ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఆంధ్రజ్యోతి కార్యాలయము
పోస్టు బాక్స్ నెం. 712 — విజయవాడ-10
ఫోను నెంబర్లలో మార్పు
బిజినెస్ మేనేజరు — 73601
ఎడిటోరియల్ బోర్డు — 74212
అడ్వర్టైజుమెంటు సెక్షన్ — 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Buy BAHCO Tools
(పరిశ్రమ కలిగిన
Screw Drivers, Hammers, Cutting Pleirs, Sockets & Accessoreis, Adjustable Spanners, Chisels etc.
ఆంధ్ర కోస్తా, రాయలసీమ జిల్లాలలో అన్ని ముఖ్య పట్టణములలో మన స్టాకిస్టు కావలయును. వివరములకు
స్టాండర్డు ఇండస్ట్రియల్ ఎంటర్ ప్రయిజెస్
(పరిశ్రమ కోస్తా — విజయవాడ-2.

122651

పంపుటి 13 సంచిక 15 | విజయవాడ, జులై 15, 1972 శనివారం | 6 పేజీలు : 18 పైసలు (Inclusive of Excise Duty)

పంచాయతీరాజ్ సంస్థలలో అవినీతి ఆరోపణలపై దర్యాప్తు

తమ శాఖ పద్దులపై చర్చకు సమాధానం చెబుతూ అసెంబ్లీలో మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 14—

పంచాయతీరాజ్ సంస్థలలో అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, బి. డి. వొ. లపై వచ్చిన నిధుల దుర్వినియోగం, లంచగొండితనం ఆరోపణలపై కట్టుదిట్టంగా విచారణ జరిపి, తీవ్రమైన చర్య తీసుకుంటామని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి నేడు అసెంబ్లీలో చెప్పారు.

తమ శాఖ పద్దులపై నిన్న, నేడు జరిగిన చర్చకు సమాధానం చెబుతూ మంత్రి పై విధంగా చెప్పారు.

పంచాయతీరాజ్ సంస్థలపై పరిశీలన జరుపుతున్న ఉన్నతాధికార సంఘం నివేదిక అందిన తరువాత ఈ సంస్థలు ప్రజలకు మరింతగా ఉపయోగపడే విధంగా తగిన మార్పులు తీసుకొనిరాగలమని ఆయన అన్నారు.

ఈ సంస్థలలో లోపాలు జరుగుతున్నట్టు అంగీకరిస్తే, అంతమాత్రాన సంస్థలనే రద్దు చేయాలనడం సరికాదని ఈ సంస్థలు వచ్చిన తరువాత గ్రామాలలో విద్య, ఆర్థిక, సాంఘిక, వ్యవసాయ రంగాలలో ఎంతో అభివృద్ధి జరిగిందని శ్రీ హయగ్రీవాచారి అన్నారు.

సభ్యులు చేసిన విమర్శలను, మూడవ అంశం మంత్రి వరసగా ప్రస్తావించి, అనేక అంశాలను ఉన్నతాధికార సంఘం నివేదిక వచ్చిన తరువాత పరిశీలిస్తామని సమాధానం చెప్పారు.

పంచాయతీ చెక్కులపై సర్చార్జీలతో పాటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరే కూడా సంతకం పెట్టవలసి వుంటుందని, వి. ఎల్. డి. బ్యూరోలకు ప్రమోషన్ అవకాశాలు ఎక్కువ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన తెలిపారు.

గ్రామీణ మంచినీటి సరఫరాకు కేటాయించిన నిధులు చాలవని, ఇవి అయితే ప్రభుత్వం వాగ్దానం చేసినట్టు స్వల్పకాలంలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం కన్న విమర్శకు సమాధానమిస్తూ మామూలు పద్ధతితో పాటు రిగ్గు ద్వారా గొట్టపుబావులు కూడా త్రవ్విస్తున్నారని, మామూలు పద్ధతి కంటె రిగ్గులతో త్రవ్వే బావులకు ఒక్కొక్కదానికి నాలుగు వేల రూపాయల అదనపు ఖర్చు తగ్గుతుందని, నిధులను సమకూర్చి రెండు మూడేళ్ళలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం సాధ్యమవుతుందని మంత్రి స్పష్టంగా హామీ నిచ్చారు.

విద్యాసంస్థలను పంచాయతీరాజ్ సంస్థల నుంచి వెనుకటి ప్రతిపాదనను ఉన్నతాధికార సంఘం నివేదిక వచ్చిన తరువాత మాత్రమే పరిశీలించవచ్చునని మంత్రి తెలిపారు.

టిబెట్లు అనే నీలం నివేదిక ప్రస్తావించి టిబెట్లు రాజకీయాలలో జోక్యంచేసుకోరాదని గ్రామ తగాదాలలో కల్పించుకుని కలతలు పెంచరాదని ఆయన అన్నారు.

గ్రామాలలో, హరిజనవాడలలో మంచినీటి సౌకర్యం. పశువులకు మచ్చుగుడ్డలను ఏర్పరచడానికి పంచాయతీరాజ్ కృషి చేస్తున్నదని శ్రీ హయగ్రీవాచారి అన్నారు.

గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం క్రింద పెట్టినవన్నీ దండుగయిపోయిందని, ఈ కార్యక్రమం క్రింద వేసిన రోడ్లు వరాలకు కొట్టుకు పోతున్నాయనే విమర్శ ఆరోపణను మంత్రి తిరస్కరించారు. ఈ కార్యక్రమం క్రింద రోడ్లు నిర్మించి, చెరువులు మరమ్మత్తులు చేసి బావులు త్రవ్వింది ఎవరికి బాగా పడితున్నవో వేలాదిమందికి ఉపాధి కల్పించడం జరిగిందని ఆయన అన్నారు.

బడిహీనవర్గాల సంక్షేమానికి పంచాయతీరాజ్ సంస్థలు నిధులు పక్షపాతంగా ఖర్చు పెడతలేదన్న విమర్శతో ఏకీభవిస్తూ గడి ఖర్చు పెట్టకుండా వుండిపోయిన నిధులను కూడా రానున్న సంవత్సరాలలో ఖర్చు పెట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి చెప్పారు.

నిజాం కాలంలో రద్దయిపోయిన చెరువులను కూడా ఇంకా మరమ్మత్తు చేయలేదన్న విమర్శ కూడా సరికాదని, అనేక చెరువులను మరమ్మత్తు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

దక్కన్ హైకోర్టు క్రింద పెండింగులో వున్న ఉద్యోగ సంబంధమైన కేసులు అభివృద్ధి పథంలో పెట్టాలని ప్రభుత్వం ఉద్దేశ్యం జారీ చేయగలదని మంత్రి చెప్పారు.

మంత్రి సమాధానం తరువాత పలు కొత్త తీర్మానాలను సభ్యులు ఆమోదించింది.

రెండవ రోజు చర్చ వివరాలు

నిధుల దుర్వినియోగం దురాశకు, అవినీతికి, అక్రమాలకు అవకాశమైపోయిన పంచాయతీరాజ్ సంస్థలను రద్దుచేయాలని, జిల్లా పరిషత్తులను పునర్వ్యవస్థీకరించి, మూడు దశలకు బదులు, రెండు దశల పంచాయతీరాజ్ వ్యవస్థలను ప్రవేశపెట్టాలని శ్రీ ఎం. వాగిరెడ్డి కోరారు.

పంచాయతీరాజ్ శాఖకు కేటాయించిన

(మిగతా 9వ పేజీలో)

లోకం తీరు

"ఎరిక్ ప్యాసయితె వాడ జుట్టు, రేపు కాలేజీలో సీటు దొరికితే మీ జుట్టు, అని దేవుడికి మొక్కుతున్నా. రెండోది కూడా చల్లగా జరిగితే బాగుండును!"

కళాశాలలో అధ్యాపకుల తొలగింపు సమస్య

ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే గ్రాంటు రద్దు చేయగలమని ముఖ్యమంత్రి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 14—

కళాశాలలో అధ్యాపకులను ప్రభుత్వ ఉత్తర్వును ఉల్లంఘించి తొలగించినపక్షంలో ఆ కళాశాలలకు ఇచ్చే గ్రాంటులను రద్దు చేయడానికి ప్రభుత్వం వెనుదీయబోదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు అసెంబ్లీలో చెప్పారు.

శ్రీ ఎం. వాగిరెడ్డి అడిగిన ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, అధ్యాపకులను తొలగించే కళాశాలల పాలక వర్గాలు ముందుగా ఉన్నత విద్యాశాఖ అనుమతి పొందాలని ప్రభుత్వ ఉత్తర్వులలో స్పష్టం చేశామని అన్నారు.

తిరువళిలో రెండు కాలేజీలలో 48 మంది అధ్యాయులను తొలగించడం జరిగిందని శ్రీ ఎం. శ్రీనివాసులురెడ్డి పేర్కొనగా ఈ విషయం తమ దృష్టికి వచ్చినదని, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ దాన్ని గురించి దర్యాప్తు జరుపుతున్నారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

విద్యుత్రోం కళాశాలలో జూనియర్ ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా అధ్యాపకులను తొలగించినట్లు శ్రీ వెంకటస్వామి కృష్ణయ్య చేయగా ఈ విషయం కూడా విచారణలో కలదని ఆ కళాశాల పాలకవర్గం తప్పు ప్రభుత్వ ఉత్తర్వులను దిక్కరించడానికి ఉద్దేశించిన దేనా వున్నదని ఆయన అన్నారు, అనవసరమైతే ఈ కళాశాలకు గ్రాంటును ఉపసంహరించగలమని ముఖ్యమంత్రి అన్నారు.

అక్టోబర్ లో హైదరాబాద్ పురపాలక సంఘం ఎన్నికలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 14— హైదరాబాద్ నగర పురపాలక సంఘానికి అక్టోబర్ నెలలో ఎన్నికలు జరిపేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి.

నియోజకవర్గాల పట్టికను సిద్ధం చేయడం వాటిని అప్పచెప్పడం మొదలైన కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది.

నియోజకవర్గాలను ఒక క్రమపద్ధతిలో పునర్విభజన చేయడానికి ప్రణాళిక అభివృద్ధి యూనిట్ పేరుతో జులై 18 వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగింది.

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల సంయుక్త ప్రదర్శనలు

26 వ తేదీకి వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 14— అత్యుత్తమ కారణమైన భూసంస్కరణలను కొనసాగించుటకు ఈ నెల 26వ తేదీన కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల సంయుక్త ఆధ్వర్యాన జరగవలసి వున్న ఊరేగింపు, బహిరంగసభను ప్రదర్శనలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి 26వ తేదీన హైదరాబాద్ రానున్నారు కనుక వాయిదా వేసినట్లు భారత కమ్యూనిస్టు ఆంధ్రప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడిక్కడ ప్రకటించారు.

ఆ రోజు ఊరేగింపు తర్వాత ప్రధానికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పిస్తారు.

ఈ సంయుక్త ప్రదర్శనలో, ఊరేగింపులో పాల్గొనవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రేమ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజాబహదూర్ గౌర్ ఇండస్ట్రియల్ లేబర్ అన్ని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు.

ఆ రోజు కార్మికులందరు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వీలుగా, అత్యవసర సర్వీసులు తప్ప, మిగిలిన ఫ్యాక్టరీలు సిన్నింటి మూసివేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

డెమొక్రాటిక్ పార్టీ సదస్సు ముగింపు

మియామీబీచ్ జులై 14 — డెమొక్రాటిక్ పార్టీ జాతీయ మహాసభ భారత కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 12.57 గంటలకు ముగిసింది.

ప్రధాని ఇందిరాగాంధి మొన్న న్యూఢిల్లీలో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్నప్పటి చిత్రాలు

ఆంధ్రజ్యోతి
ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయనిధి
ఇచ్చి వుంటే, తిరిగి యివ్వండి
ఇవ్వకపోతే, వెంటనే యివ్వండి
అగ్నిబాధితులను ఆదుకొనండి
మీ విరాళాలు వెంటనే పంపండి

సంతృప్తికరమైన జవాబులు ఇవ్వడంలో మంత్రుల వైఫల్యం

సరైన సమాచారం సిద్ధంగా వుంచుకోవాలని వారికి స్పీకర్ శ్రీ రంగారెడ్డి సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 14— రాష్ట్ర పరిపాలనలో అధికారులు తగిన సమాచారం అందజేయని కారణంగా, నేడు శాసనసభలో జరిపిన ముగ్గురు మంత్రుల ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వడంలో విఫలమయ్యారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చిన మంత్రులలో మొదటివారు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం. శ్రీ డి. వెంకటేశం ప్రశ్నకు సమాధానమిస్తూ, అనావృష్టి ప్రాంతాలలో నీటిని వినియోగించే పద్ధతితో వ్యవసాయం చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వానికి లేదని అన్నారు.

కాని మరొక అనుబంధ ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఈ పద్ధతిని రాయలసీమ అభివృద్ధి పథకంలో ప్రవేశపెట్టాలనుకున్నట్టు అన్నారు. గత సంవత్సరం ఈ పథకం కడప జిల్లాలో అమలుపరచామని అన్నారు.

అటు శ్రీ రంగారెడ్డి కలుగజేసుకుని రాయలసీమ అభివృద్ధి మండలిని ప్రత్యేకప్రభుత్వంగా ఏర్పరిచేస్తున్నారా? అని ప్రశ్నించారు.

దానిపై ముఖ్యమంత్రి సదరు మండలి ఇచ్చిన జవాబు సంతృప్తికరంగా లేదన్న విషయం అంగీకరించారు.

శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి మంత్రిగారు చెప్పినదంతా అబద్ధాలని నోట్ మీద నిలబడుగారే ఉన్నకొంటున్నారు.

ముఖ్యమంత్రి. అలా అనడం సరికాదు. సభ్యులు ప్రశ్న మెంబరీ సంప్రదాయానికి వ్యతిరేకమైన పదాలు ఉపయోగించారు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డి: జవాబు బ్రాంచి అధికారి కాపీడీ చేదామనుకుని బ్రాకెడీ చేశారు.

రెండవవారు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్నారు.

శ్రీ పి. వి. రమణ ప్రశ్నకు శ్రీ అన్వారీ సమాధానమిస్తూ, రెండు ప్రైవేట్ వైద్యకళాశాలలు కాకతీయ, రంగారాయ. కాపిటేషన్ ఫీజులు వసూలు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు అయితే, ఎంత డబ్బును వసూలు చేయడానికి ఆ రెండు కాలేజీలకు అనుమతి ఇచ్చిందో మంత్రి చెప్పలేక పోయారు.

రంగారాయ వైద్య కళాశాల కాపిటేషన్ ఫీజు 12 వేల రూపాయలు వసూలు చేస్తున్నదని ఆరోపిస్తూ, దానిని అదుపులోనియవలసిందిగా శ్రీ పి. వి. కె. రావు కోరారు.

మంత్రి మేం ఎలా అనగలం? అని ఈ ఫీజులన్నవే నడుస్తున్నాయి.

ముఖ్యమంత్రి కలుగజేసికుంటూ, కాపిటేషన్ వసూలు చేయడానికి ఆ కాలేజీలకు అనుమతి ఇచ్చామని, అనుమతిలేని డొనేషన్లు కంటె ఎక్కువ వసూలు చేసినట్లు ఎవరైనా దృష్టికి వస్తే చర్యతీసుకుంటాం. ప్రభుత్వం ఈ సమస్యలో కలుగజేసుకోదని అన్నారు.

ప్రభుత్వం సోషలిజం. పన్నుకాదు ప్రజలు అంటుంది. సామాన్య మానవుడు ఎవరైనా ఇంత కాపిటేషన్ ఫీజు ఇచ్చుకోగలడా అని శ్రీ శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ రెండు కాలేజీలను ఎందుకు స్వాధీనపరచలేదని శ్రీ రెడ్డి అడిగారు.

ప్రభుత్వం అలా చేయలేదని మంత్రి అన్నారు.

ఈ రెండు కాలేజీలపై పరిపాలనా

(మిగతా 9వ పేజీలో)

రాష్ట్రపతి శ్రీ గిరి స్వదేశం రాక

విమానాశ్రయంలో ప్రధాని ప్రభృతుల స్వాగతం

న్యూఢిల్లీ, జులై 14— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, యూగోస్లావియా, అల్బేనియా దేశాలలో తమ 11 రోజుల అధికార పర్యటన ముగించుకుని నేడు స్వదేశం తిరిగి వచ్చారు.

పాలం విమానాశ్రయంలో శ్రీ గిరికి ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్, ప్రధాని, క్యాబినెట్ మంత్రులు, ఇతర ప్రముఖులు స్వాగతం చెప్పారు.

శ్రీ గిరి వెంటనే పార్లమెంటు మంత్రి నూరుల్ హసన్ తూతా గిరివెంట తిరిగి వచ్చారు.

శ్రీ గిరికి ఆహ్వానం చెప్పేందుకు, ఆయన పర్యటించిన దేశాల రాయబారులు ప్రతినిధులు కూడా విమానాశ్రయానికి వచ్చారు. వారు మెంబర్ సభ్యులు, సీనియర్ సైనిక, పౌర అధికారులు కూడా వచ్చారు.

మంత్రులందరిలో శ్రీ గిరి కరదీపనం చేసి అభినందనం చేసికున్నారు.

అమెరికా వైస్ ప్రెసిడెంట్ పదవి ఎన్నికలు

డెమొక్రాటిక్ అభ్యర్థిగా సెనెటర్ ఈగిల్‌టన్

—జార్జి మెక్ గవర్న్ నిర్ణయం

మియామి (అమెరికా), జులై 14—

అమెరికా వైస్-ప్రెసిడెంట్ పదవికి డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా, మెక్ గవర్న్ నియమించిన సెనెటర్ థామస్ ఈగిల్‌టన్ పేరును డెమొక్రాట్ సదస్సు ధృవీకరించింది.

24 మంది పేర్లు పరిశీలించి తరువాత కాస్త ఆలోచించుకు ప్రాధాన్యమిస్తున్నట్లు మెక్ గవర్న్ చెప్పారు.

42 సంవత్సరాల ఈగిల్‌టన్ పేరును నామినేషన్ చేయడానికి గడువు ముగియ మండగా ప్రకటించారు.

ఈగిల్‌టన్‌కు కార్మికులలో, కార్మిక సమస్యలలో బాగా సంబంధం వున్నది.

ఈ నియామకంపట్ల ఈగిల్‌టన్ హర్షం వ్యక్తపరచారు. పార్టీలో అందరూ తమను పూర్తిగా సమర్థిస్తారన్న ధీమా ఆయన వ్యక్తం చేశారు.

తమ పార్టీ నవంబర్ ఎన్నికలలో ప్రెసిడెంట్ పదవిని ఓడిపోతుందన్న విశ్వాసాన్ని కూడా ఆయన వెల్లడించారు.

ఈగిల్‌టన్ నియామకం రాజకీయాలలో ఒక సంచలనం అని ప్రతినిధి చెప్పారు.

ఈగిల్‌టన్ రాజకీయాలలో ప్రవేశించక ముందు కార్మిక న్యాయవాదిగా వుండేవారు తరువాత మిస్సోరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా పనిచేశారు.

వాషింగ్టన్‌లో ఎన్నికల తుదిఘట్టం ఒక సమస్యగా, సమాధానం వున్నది.

ప్రెసిడెంట్, వైస్-ప్రెసిడెంట్ పదవులకు నియమితులైన మెక్ గవర్న్, ఈగిల్‌టన్‌లకు వ్యాపారస్తులు విరాళాలు సమకూర్చి వెనెటర్ ఎన్నికకు కృషి చేస్తారని తెలియజేశారు.

అయితే అల్లర్లను నివారించాలంటే అదుపులో పెట్టడం జరిగిందని ఆ రేడియో తెలియజేసింది.

ఇవాళ సాయంత్రం 8.00 గంటలకు నగరంలో అన్ని ప్రాంతాలలోను తిరిగి కర్ఫ్యూ విధించారు.

వాషింగ్టన్ మెట్రోపాలిటన్ ప్రాంతం మాత్రం కర్ఫ్యూ విధించలేదు.

ఇండియన్ ఐరన్ స్టీల్ కంపెనీ కేంద్రంచే స్వాధీనం

కలకత్తా, జులై 14 — ఆర్థికశాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇండియన్ ఐరన్ స్టీల్ కంపెనీని రెండు సంవత్సరాలపాటు స్వాధీనం చేసుకొంటున్నట్టు నేడు ప్రకటించింది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ నేడు ఎన్నికల బెంగాల్ శాసనసభలో ప్రకటించారు.

రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు ద్వారా నేడు మేనేజ్‌మెంటును ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది.

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటిస్తూ 1965 నుంచి కుంటుపడి ఉత్పత్తి క్షీణించిన పడిపోయిందన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నదని అన్నారు.

తమిళనాడు రైతుల ఆందోళన

అరెస్టు అయినవారి విడుదలకు ఉత్తర్వు

మద్రాసు, జులై 14—తమిళనాడు రైతుల ఆందోళన సందర్భంలో పికెటింగ్ జరిపి అరెస్టు అయినవారిని, శిక్షలు పడిన వారిని విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు పేడిక్కడ అధికారిక్యా ప్రకటించారు.

పికెటింగ్‌కాక ఇంకా ఆరోపణలుగల వారిని మాత్రం విడుదలచేయలేదు.

జులై 13 వ తేదీన బంద్ సందర్భంలో మద్రాసులో 1040 మందిని అరెస్టుచేయడం జరిగింది. వీరందరిని విడుదలచేయడం జరిగిందని పోలీసు కమిషనర్ చెప్పారు.

కరాచిలో చెదురుముదురుగా అల్లర్లు

కొన్ని ప్రాంతాలలో తిరిగి కర్ఫ్యూ

న్యూఢిల్లీ, జులై 14— కరాచీలో పరిస్థితులు తారాడాద్, హైదరాబాద్ మరి రెండు ప్రాంతాలలో మేము చెదురుముదురుగా ఎంతో ఉన్నట్లు జరిగినట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

అయితే అల్లర్లను సకాలంలో అదుపులో పెట్టడం జరిగిందని ఆ రేడియో తెలియజేసింది.

ఇవాళ సాయంత్రం 8.00 గంటలకు నగరంలో అన్ని ప్రాంతాలలోను తిరిగి కర్ఫ్యూ విధించారు.

కరాచీ మెట్రోపాలిటన్ ప్రాంతం మాత్రం కర్ఫ్యూ విధించలేదు.

ప్రకటన
ఒంగోలు, శ్రీరాం పిక్చరు ప్యాలెస్‌లో కాంటిన్, కిల్లి, సిగరెట్లు, కూల్‌డ్రింక్సు పాపులు 10-7-1972 నుండి నడుపుకొనుటకు అనుకూలమైనవారు మేనేజ్‌మెంటుకు వ్రాయవచ్చును లేదా స్వయముగా వచ్చి మాట్లాడవచ్చును
శ్రీరాం పిక్చరు ప్యాలెస్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా (A.P.).

1972 జులై 15 శనివారం
శ్రీ వికారి నామ సంవత్సర ఆషాఢ శుద్ధ పంచమి
పంచమి: రా॥ 9_15 పుబ్బ: పు॥ 3_22
వర్జ్యం: రా॥ 11_05 నుంచి 12_48 వరకు

* * *

1972 జులై 16 ఆదివారం
శ్రీ వికారినామ సంవత్సర ఆషాఢ శుద్ధ షష్ఠి
షష్ఠి: రా॥ 10_28 ఉత్తర: పా॥ 5_05
వర్జ్యం: రా॥ 2_16 నుంచి 4.01 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మెక్ గవర్న్ విజయం

అమెరికన్ రాజకీయ వ్యవస్థ చిత్రమైంది. రెండే రెండు పార్టీలు. ఒకటి రిపబ్లికన్ పార్టీ, మరొకటి డెమొక్రాటిక్ పార్టీ. అవి దాదాపుగా సమానమైన బలం కలిగినట్టివి.

ప్రెసిడెంట్ పదవి మొదలుకుని, సాధారణ శాసన సభ్యత్వం వరకు దాదాపుగా అన్ని అధికార పదవులు ఈరెండు పార్టీలలో దేనికో ఒకదానికి రావలసిందే. ముఖ్యంగా ప్రెసిడెంట్ పదవి—అయితే ఆడ, లేకపోతే మగ అన్నట్టు—అయితే రిపబ్లికన్, లేకపోతే డెమొక్రాట్.

అందువల్లనే, నాలుగేళ్ళ కొకసారి జరిగే ప్రెసిడెన్షల్ ఎన్నికలకు ఎంత ప్రాముఖ్యం వున్నదో, వాటికి ముందు జరిగే రిపబ్లికన్, డెమొక్రాటిక్ పార్టీల మహాసభలకు (కన్వెన్షన్‌లకు) కూడా అంతే ప్రాముఖ్యం వున్నది. ఈ మహాసభలలో ఆ పార్టీలు ప్రెసిడెన్షల్ ఎన్నికలకు తమ అభ్యర్థులను నామినేట్ చేస్తాయి. ఈ నామినేషన్ పొందడానికి ఆయా పార్టీల అభ్యర్థులు ప్రెసిడెన్షల్ ఎన్నికలలో విజయానికి చేసినంత భగీరథ ప్రయత్నాన్ని తరచుగా చేస్తూ వుంటారు

రానున్న నవంబర్‌లో ప్రెసిడెన్షల్ ఎన్నికలకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి నిర్ణయం సమస్యలేదు. ప్రెసిడెంట్ నిక్సన్ తిరిగి పోటీ చేయబోతున్నారు.

డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి నిర్ణయమే ఒక పెద్ద సమస్య అయింది. ప్రతిపక్షంలో వున్న పార్టీకి ఇది తప్పనిసరి సమస్య అయినప్పటికి, ఈ సారి ఇది పార్టీ ఐకమత్యానికే ప్రమాదం తెచ్చిపెట్టగల విధంగా పరిణమించింది.

డెమొక్రాటిక్‌పార్టీ నామినేషన్ కోసం ప్రయత్నించిన పలువురిలో సౌత్ డకోటా సెనెటర్ జార్జి మెక్ గవర్న్‌ను తన అభ్యర్థిగా పార్టీ మహాసభ మొన్న ఎన్నుకున్నది. ఆయనకు పార్టీ నామినేషన్ లభిస్తుందని నాలుగైదు నెలల కిందట ఎవ్వరు ఊహించనైనాలేదు. అనేక విధాలుగా ఆయనది అసాధారణ విజయం.

డెమొక్రాటిక్ పార్టీలో హ్యూబర్ట్ హంఫ్రీ, ఎడ్మండ్ మస్కీ, జార్జి వాలెస్ మున్నగు వారి వలె జార్జి మెక్ గవర్న్ పెద్దగా పలుకుబడి కలవాడుకాదు. పైగా తీవ్రవాదాలు కలిగిన వాడుగా ప్రతీతి. ముఖ్యంగా తాను ప్రెసిడెంటుగా ఎన్నికైతే, వెంటనే వియత్నాం యుద్ధానికి స్వస్తిచెప్పగలనని ఆయన చేసిన ప్రకటన, అమెరికన్ ఆర్థిక, సాంఘిక వ్యవస్థలలో తాను తీసుకురాగలనని ఆయన ప్రకటించిన మార్పులు పార్టీ పెద్దలలో ఆయనపట్ల పై ముఖ్యం కలిగించాయి.

అయితే, పార్టీ పెద్దలకు పైముఖ్యం కలిగించిన తీవ్రవాద విధానాలే జార్జి మెక్ గవర్న్ పట్ల పార్టీ ప్రతినిధులలో అపారమైన ఆదరాభిమానాలు కలిగించినట్టు కనిపిస్తున్నది. ఒకటి తర్వాత మరొకటిగా పెక్కు రాష్ట్రాలలో డెమొక్రాటిక్ పార్టీ ప్రతినిధులు మెక్ గవర్న్‌కు అనుకూలురుగా తిరిగిపోయారు. ఆయనకు అభ్యర్థిత్వం లభించకుండా చేయడానికి హంఫ్రీ మొదలైన నాయకులు తుది నిమిషంవరకు చేస్తూ వచ్చిన ప్రయత్నాలన్నింటిని మొన్న మైయామీ బీచ్‌లో జరిగిన డెమొక్రాటిక్ పార్టీ ప్రతినిధుల మహాసభ వ్యర్థం చేసింది; మెక్ గవర్న్‌ను తన అభ్యర్థిగా నామినేట్ చేసింది.

అయితే, ఇలు అకస్మాత్తుగానే పండగ కానట్టు, డెమొక్రాటిక్ అభ్యర్థిత్వాన్ని సంపాదించుకున్నప్పటికి, మెక్ గవర్న్‌కు రానున్న ప్రెసిడెన్షల్ ఎన్నికలలో విజయం అంత సులభ సాధ్యమైన విషయం కాదు. తిరిగి ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావడానికి రిచర్డ్ నిక్సన్ ఒక ఏడాదిగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలో వున్న వ్యక్తిగా నిక్సన్ కున్న స్థానబలిమి మెక్ గవర్న్‌కు లేదు. అందువల్ల ఆయన నిక్సన్ నుంచి గట్టి పోటీనే ఎదుర్కొనబోతున్నారు.

అయినా, అమెరికన్ రాజకీయ చరిత్రలో ఎన్ని ఆశ్చర్యకర పరిణామాలు ఎన్నిసార్లు జరగలేదు? గత చరిత్రలోనికి పోనక్కరలేదు, డెమొక్రాటిక్ అభ్యర్థిత్వాన్ని మెక్ గవర్న్ సంపాదించుకొనడమే ఒక ఆశ్చర్యకర సంఘటన. అయినప్పుడు, ఆయన ప్రెసిడెన్షల్ ఎన్నికలలో నిక్సన్‌ను ఓడించినా ఆశ్చర్యపడ నక్కరలేదు.

డెమొక్రాటిక్ అభ్యర్థిత్వాన్ని మెక్ గవర్న్ సంపాదించుకొనగలగడానికి ఒక ముఖ్య కారణం ఆయన తన పార్టీలోని యువతరాన్ని ఆకర్షించగలగడమేనని చెబుతున్నారు. ఇది నిజమే కావచ్చు. ప్రస్తుతం అమెరికన్ సమాజంలో యువతరం వాణి పూర్వంకంటె హెచ్చుగా, బలంగా వినిపిస్తున్నది. ప్రెసిడెన్షల్ ఎన్నికలలో సయితం సెనెటర్ మెక్ గవర్న్ ఓటర్లలో తగినంత సంఖ్యాబలం గల యువతరాన్ని ఆకర్షించగలిగితే ఆయన విజయం సుసాధ్యం కావచ్చు.

దేశంలో పెట్రోల్, సహజ వాయువుల అన్వేషణ

సమగ్రంగా జరగవలసి వున్నదని కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

డెహ్రాడూన్, జులై 14 — దేశం అవసరాలను తట్టుకొనడానికి వీలుగా పెట్రోల్ సహజ వాయువుల పరిశోధన, ఉత్పత్తి హెచ్చించడానికిగాను సమగ్రమైన సర్వే నిర్వహిస్తున్నారు.

ఈ విషయాన్ని కేంద్ర స్థానింగ్ మంత్రి శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఆయన పెట్రోల్ సహజవాయువులపై రెండు రోజుల గోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు.

మౌలికీయ కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, సాంఘిక, ఆర్థిక లక్ష్యాలను దృష్టిలో వుంచుకుని ఎత్తు ప్రణాళికకు పరిశోధన పథకాన్ని రూపొందిస్తున్నదని ఆయన చెప్పారు.

కాస్త్రవేత్తలకు స్వేచ్ఛాపూరిత కాస్త్రీయ వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నదని ఉద్యోగుల పెతనాలను, వర్తనాలను తప్పించడానికి ప్రయత్నిస్తున్నదని ఆయన వివరించారు.

ఇంతవరకు కాస్త్ర సాంకేతిక విద్యానికి లభించిన ప్రాధాన్యత నివ్వనందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

కాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను హెచ్చుచేయాలని ఆయన అన్నారు.

ప్రణాళిక, అభివృద్ధి కార్యక్రమాలలో కాస్త్రవేత్తలు పూర్తిగా పాల్గొనాలని ఆయన అన్నారు. దేశంలో ఉత్తములైన కాస్త్రవేత్తలు పలువురు తయారైనందుకు ఆయన సంతోషం వ్యక్తంచేశారు.

కాస్త్రవేత్తలకు అవకాశాలు పెంచాలని ఆయన అన్నారు.

అంతకు ముందు సర్వేయర్ జనరల్ హరినారాయణ మాట్లాడుతూ కాస్త్ర విజ్ఞానాలను వినియోగించుకొనడం అవసరమని అన్నారు.

"ఆక్రమిత కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపండి"

పాకిస్తాన్‌కు షేక్ అబ్దుల్లా సవాలు

శ్రీనగర్, జులై 14 — జమ్ము కాశ్మీర్ స్వయంప్రతిపత్తి హక్కును పాకిస్తాన్ బలపరుస్తున్నట్టు మాటలలో గాక చేతలు రుజువు చేయాలని పాక్ నాయకులకు షేక్ అబ్దుల్లా సూచించారు

పాక్ నాయకులకు నిజంగా స్వయం నిర్ణయ హక్కు నివ్వడంలో తప్పుకలదన్న నమ్మకంలో మొదట ఆక్రమిత కాశ్మీర్‌లోనే ప్రారంభించాలని ఆయన అన్నారు.

షాహిద్ మజీదులో విన్న నాయకత్రయ ప్లెబిసైట్ ప్రచారం చేసిన వ్యక్తి నీదుల సభలో ఆయన ప్రసంగించారు.

మాకు సంబంధించినంతవరకు మేము ఇరుదుల ఆధారపడ్డాము. పాకిస్తాన్ తన ఆక్రమిత ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇచ్చి మమ్ములను పోరాటానికి పురికొలిపాలని అబ్దుల్లా అన్నారు.

కాశ్మీరు సమస్యపై ఇండో-పాక్ మధ్య ప్రభుత్వ స్థాయిలో జరిగే చర్చలలో మూడవ వ్యక్తిని రానీయమన్న శ్రీమతి గాంధి ప్రకటనను ఆయన ప్రస్తావిస్తూ తీవ్రవాదన కాశ్మీరీ ప్రజలకు సమాధానపరచలేదని అన్నారు.

కాశ్మీర్ మూడవదేశం కాదని, ఇండియా పాక్‌ల చర్చించే తమ దేశం గురించేనని ఆయన అన్నారు.

ఆక్రమిత కాశ్మీరీ ప్రతినిధులు లేకుండా ఇండో-పాక్‌ల తమ గురించి తీసుకునే నిర్ణయాన్ని, కాశ్మీరీలు ఆమోదించరని అబ్దుల్లా అన్నారు.

స్వాతంత్ర్య రజతోత్సవాలలో ఖైదీల విడుదల ప్రతిపాదన

ప్రభుత్వ పరిశీలనలో లేదని అసెంబ్లీలో రాష్ట్ర హోం మంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 14 — ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 125 జయంతి ఉత్సవాల సందర్భంగా కాని, భారత స్వాతంత్ర్య రజత్ త్సవాల సందర్భంగా కాని రాజకీయ ఖైదీలు కొందరు అనుభవిస్తున్న ఖైదీలను విడుదలచేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించడంలేదని హోంమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు మొన్న అసెంబ్లీ సమావేశంలో తెలియజేశారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి శ్రీ వి. హెచ్. పరిపూర్ణానాయుడు శ్రీ వి. వి. కె. రావు ప్రతిపాదించిన ఒక పావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఖైదీలను విడుదలచేయాలని ప్రకాశం శతజయంతి ఉత్సవాల నిర్వహణకు ఎర్పాటుచేసిన కమిటీ విధానను చేయలేదని, కమిటీ విధానమే పరిశీలించగలమని మంత్రి చెప్పారు.

గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు లగు ఖైదీలకు శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలు అనేక మందిని విడుదల చేయడం జరిగిందని దేశ స్వాతంత్ర్యం రజత త్సవాల సందర్భంగా ఈసారి అటువంటి మార్గాన ఏదీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదని, ఇప్పుడ్కాలం దానిని అనుసరిస్తుందని హోంమంత్రి తెలిపారు.

ఖైదీల విడుదల గురించి లోగడ ముఖ్యమంత్రి హామీ యిచ్చారని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ పేర్కొనగా ముఖ్యమంత్రి లేచి సత్సలైట్ల గురించి మాత్రమే తాను చెప్పానని, ఈ ఉత్సవాల సందర్భంగా కాదని స్పష్టంచేశారు.

రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని, శ్రీ వి. వి. కె. రావు అంతకుముందు విజ్ఞప్తి చేశారు.

సత్సలైట్ నాయకుడు శ్రీ నాగభూషణం పట్నాయక్‌కు విధించిన శిక్షను తగ్గించాలని రాజకీయ శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలను విడుదలచేయాలని శ్రీమతి జె. ఈశ్వరీబాయి కోరారు.

భూమిఅయస్థాంత ధ్రువాల తారుమారు

30 వేల ఏళ్ళకిందట జరిగినట్టు నూతన సిద్ధాంతం

న్యూఢిల్లీ, జులై 14 — భూమి ఉత్తర దక్షిణ అయస్కాంత ధ్రువాలు సుమారు 30 వేల ఏళ్ళ కిందట తారుమారైనవని ఒక అధ్యయనం కాస్త్రజ్ఞులు కొత్త సిద్ధాంతం తీసుకొన్నారు.

ఇంతకుముందు ఉత్తర, దక్షిణ అయస్కాంత ధ్రువాలు తారుమారు ఏడు లక్షల ఏళ్ళ కిందట జరిగిందని భూ శాస్త్రవేత్తలు భావించారు. కాని, న్యూసౌత్ వేల్స్‌లో మంగో సరస్సు వద్ద పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన త్రవ్వకాలలో బయల్పడిన అదిమ నివాసుల ఎముకల ఆధారంగా ఆస్ట్రేలియన్ శాస్త్రవేత్త డాక్టర్ బార్నెట్ ఈ కొత్త సిద్ధాంతం ప్రతిపాదించారు.

12 ఏండ్ల బాలునికి బోయింగ్ విమానంలో జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, జులై 14 — ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 737 విమానంలో విన్న ఉదయం ఒక బాలుని 12 వ జన్మదినోత్సవం సంప్రదాయ పద్ధతిగా కేక్‌ను కొనుక్కొని జరిగింది.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన "వైకుంఠి పురం రావు" అనే ఈ బాలుడు 1960 జులై 12 వ తేదిన రంగూన్ - కలకత్తాల మధ్య విమానంలోనే జన్మించాడు. అతని తల్లిదండ్రులు తమ బిడ్డకు విమానం పేరు పెట్టుకున్నారు.

ప్రస్తుతం కలకత్తాలో చదువుకుంటున్న రావు ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఆఫీసు.

ఈజిప్టు ప్రధాని మాస్కో రాక

మాస్కో, జులై 14 — ఈజిప్టు ప్రధాని అహ్మద్ సిద్కీ సోవియట్ యూనియన్‌లో అయిదు రోజుల పర్యటన నిమిత్తం నిన్న మాస్కో వచ్చారు.

విమానాశ్రయం వద్ద ఆయనకు అతిథి కోసిగిన్ స్వాగతం చెప్పారు.

మధ్య ప్రాచ్యంలో శాంతి సంప్రదింపులు మాస్కో చర్చలలో ప్రధానంగా రావచ్చునని తెలుస్తున్నది.

శాంతిమార్గంలో మొదటి అడుగు

సిమ్లా ఒప్పందంపై వినోబా భావే వ్యాఖ్య

వార్ధాగాంధీ, జులై 14 — ఆచార్య వినోబా భావే, ఇటీవల సిమ్లా ఒప్పందాన్ని శాంతిమార్గం వైపు మొదటి మెట్టుగా వర్ణించారు.

భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు తమ సైనిక వ్యయం తగ్గించుకొనవలసి ఒప్పందానికి వచ్చినట్లు కాగలదని ఆయన అన్నారు.

77 సంవత్సరాల గాంధి శిష్యురాలు శ్రీమతి గాంధి వైఖరికి ప్రశంసించారు.

టోక్యో, జులై 14 — తూర్పు నేపాల్‌లో రాజీనామా పెట్టిన ఖైదీ విడుదల చేసి పెట్టినట్టు నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

ఉపఖండంలో శాంతి స్థాపనకు ఇండియా కృషి

శ్రీ వి. వి. గిరితో చర్చల సందర్భంగా ఆయన పర్యటించిన దేశాల అధిపతుల ప్రశంస

కాబూల్, జులై 14 — భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి యుగోస్లావియా, అఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఈజిప్టు దేశాలలో 11 రోజుల పర్యటనను ముగించుకుని స్వదేశం చేరారు.

ఈ అధికార పర్యటన సాధారణమైన దిగానే పరిగణించబడినప్పటికి, రాష్ట్రపతి ఆయనతోపాటు పర్యటించిన ఇతర అధికారులు, అయాదేశాల ప్రభుత్వాధినేతలు, ఇతర నాయకులతో పెక్కు అంతర్జాతీయ సమస్యలపై జరిపిన చర్చలు, భారతదేశ విధానాలకు సంబంధించి ఎర్పడిన అపోహలు తొలగించడానికి ఎంతగానో తోడ్పడ్డాయి.

రాష్ట్రపతి పర్యటన విశేషాలు తాము జాగ్రత్తగా గమనిస్తున్నట్లు శ్రీమతి గాంధి స్వయంగా అన్నారు.

శ్రీ గిరి విమాన ప్రమాదాన్ని క్షేమంగా తప్పించుకున్నందుకు శ్రీమతి గాంధి ఆనందం వ్యక్తంచేస్తూ సందేశం పంపారు.

ఉపఖండంలో శాంతి స్థాపనకు ఇండియా తీసుకున్న చొరవ పట్ల విశేషంగా మేము ఒప్పందంపై రాష్ట్రపతి తాము పర్యటించిన దేశాల అధిపతులు వెలిబుచ్చినట్లు పొందుపరిగినది.

అఫ్ఘనిస్తాన్ గ్రూపు ఎడ్యుకేషన్ అయ్యేందుకు అఫ్ఘనిస్తాన్ కొన్ని దేశాలను పద్నాలుగా చేర్చి అఫ్ఘనిస్తాన్ పేరుగాంచడానికి కొన్ని అభివృద్ధి పనులు చేపట్టిన ప్రయత్నాలను రాష్ట్రపతిప్యాలస్ ప్రక్కన నిలిచింది.

అఫ్ఘనిస్తాన్‌లో పద్నాలుగా చేరడానికి ఆ దేశం అర్హత గలదా అనుకుని అభివృద్ధిని తీసుకోవాలని శ్రీ గిరిని కలుసుకొన్న నాయకులందరు ప్రశ్నించారు. శ్రీ గిరి ఎర్పాటుచేసిన దేశాల దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది బంగ్లాదేశ్‌ను అభివృద్ధి గ్రూపులో చేర్చుకొనడానికి వాడు అమోదించాలని కూడా తెలుస్తున్నది.

యుగోస్లావియా, ఇరాక్, ఈజిప్టు దేశాలు ఇప్పటికే బంగ్లాదేశ్‌ను గుర్తించాయి అఫ్ఘనిస్తాన్ కూడా గుర్తించే కాలం ఇంకెంత దూరంలో లేదు.

ఉపఖండంలో శాంతిస్థాపన విషయం తర్కించి పరిష్కరించుకుని మొన్న ఇక్కడి భారతీయులు ఇచ్చిన విందులో ఆయన ప్రసంగిస్తూ, దేశప్రజలు, ప్రభుత్వం పూర్తి సహకారం భారత వాణిజ్యవేత్తలు పొందాలన్నారు.

ఆదేశ ప్రజా ప్రయోజనాలను మీద గమనించడంలో శ్రీ గిరి అన్నారు. ప్రారంభించే పరిశ్రమలు ఆదేశ ప్రజల అవసరాలకు అనుగుణంగా వుండాలని, ప్రజలకు ఉపాధికల్పించేవిగా వుండాలని అన్నారు. ఈ సందర్భంగా మీకు హృదయపూర్వకమైన ఆతిథ్యం ఇచ్చి, అనేక సౌకర్యాలు కల్పించిన ఆదేశానికి మీ దన్యవాదాలు నెరవేర్చవలసి వుందని శ్రీ గిరి వ్యాపారులకు సలహా ఇచ్చారు.

మార్పుదేశంలో జరుగుతున్న పురోభివృద్ధిని గమనిస్తూ వుండాలని, లేకపోతే మీరు మీ దేశానికి కొత్తవాడుగా తయారవుతారని ఆయన అన్నారు.

శ్రీ గిరి ఇండియా మొగలాయి మంత్రి ప్రారంభిస్తూ దాదాపు గోరువందరిగాడు. 16 వ శతాబ్దంలో దాదాపు ఎర్పాటుచేసిన ఒక పూర్వపు ఇంటి శ్రీ గిరి ఇస్తాడితో తయారుచేసి అందమైన చిత్రాలను బహుమతిగా ఇచ్చారు. దాదాపు ఈ పూర్వపు ఇంటి నేటి సమాధిచేయాలని కోరారు.

భారత స్వాతంత్ర్య రజతోత్సవాలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, గతంలో ఎన్నడూ సంతోషం ఇవ్వని భారత జాతి సమైక్యతతో వుందని అన్నారు

విదేశాలలో వున్న భారతీయులు ఇవ్వడం వల్ల సమ్మేళనం. విశ్వాసాలను కలుపుకోవాలని. ఆ భావాన్ని తామందేచ్ఛే ప్రజలకు కూడా కలుగజేయాలని శ్రీ గిరి అన్నారు.

ఒంగోలులో ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాద్, జులై 14 — రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ నెల 16 న ఇక్కడ ఒంగోలులో ఒంగోలు నియోజకవర్గం మర్నాడు ఆయన వినోదరాయపురంలో పాల్గొని ప్రభుత్వానికి ప్రాంతీయ పోర్టుపనం చేస్తారు. తర్వాత ఒంగోలులో జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి 17 వ తేదీ ఉదయానికి హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

ఓడిపోయిన దేశాల అధిపతుల ప్రశంస

వెళ్ళిన ప్రతిచోట శ్రీ గిరికి హృదయపూర్వక స్వాగతం లభించింది.

శ్రీ గిరి కాబూల్‌లో భారతీయ వ్యాపారుల సమావేశంలో ప్రసంగించారు.

అఫ్ఘనిస్తాన్‌కు అవసరమైన పరిశ్రమలను నెలకొల్పే విషయం పరిశీలించాలని ఆ దేశంలో వుంటున్న ప్రముఖ భారతీయ వాణిజ్య సంస్థలకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విన్న సలహా ఇచ్చారు.

అఫ్ఘనిస్తాన్‌లో తమ ఆరు రోజుల పర్యటన పండగ్నాన్ని పురస్కరించుకుని మొన్న ఇక్కడి భారతీయులు ఇచ్చిన విందులో ఆయన ప్రసంగిస్తూ, దేశప్రజలు, ప్రభుత్వం పూర్తి సహకారం భారత వాణిజ్యవేత్తలు పొందాలన్నారు.

ఆదేశ ప్రజా ప్రయోజనాలను మీద గమనించడంలో శ్రీ గిరి అన్నారు. ప్రారంభించే పరిశ్రమలు ఆదేశ ప్రజల అవసరాలకు అనుగుణంగా వుండాలని, ప్రజలకు ఉపాధికల్పించేవిగా వుండాలని అన్నారు. ఈ సందర్భంగా మీకు హృదయపూర్వకమైన ఆతిథ్యం ఇచ్చి, అనేక సౌకర్యాలు కల్పించిన ఆదేశానికి మీ దన్యవాదాలు నెరవేర్చవలసి వుందని శ్రీ గిరి వ్యాపారులకు సలహా ఇచ్చారు.

మార్పుదేశంలో జరుగుతున్న పురోభివృద్ధిని గమనిస్తూ వుండాలని, లేకపోతే మీరు మీ దేశానికి కొత్తవాడుగా తయారవుతారని ఆయన అన్నారు.

శ్రీ గిరి ఇండియా మొగలాయి మంత్రి ప్రారంభిస్తూ దాదాపు గోరువందరిగాడు. 16 వ శతాబ్దంలో దాదాపు ఎర్పాటుచేసిన ఒక పూర్వపు ఇంటి శ్రీ గిరి ఇస్తాడితో తయారుచేసి అందమైన చిత్రాలను బహుమతిగా ఇచ్చారు. దాదాపు ఈ పూర్వపు ఇంటి నేటి సమాధిచేయాలని కోరారు.

భారత స్వాతంత్ర్య రజతోత్సవాలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, గతంలో ఎన్నడూ సంతోషం ఇవ్వని భారత జాతి సమైక్యతతో వుందని అన్నారు

విదేశాలలో వున్న భారతీయులు ఇవ్వడం వల్ల సమ్మేళనం. విశ్వాసాలను కలుపుకోవాలని. ఆ భావాన్ని తామందేచ్ఛే ప్రజలకు కూడా కలుగజేయాలని శ్రీ గిరి అన్నారు.

భారత కమ్యూనిస్టులు

1971 మార్చిలో జరిగిన ఎన్నికలలో విజయం సాధించడం ద్వారా భారత కమ్యూనిస్టులను కాంగ్రెసు పార్టీ పూర్తిగా కుదిపివేసిందని, మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ కాని, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కాని కొంతకోలేకపోయాయని ఆ నివేదికలో పేర్కొన్నారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో విభేదాలు రావడంతో 1971లో బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ దెబ్బతిన్నది.

సింహళం, పశ్చిమ బెంగాల్, ఇటలీలలో కమ్యూనిస్టు పార్టీల పక్షత్వం పెరిగింది బ్రిటన్, ఈక్వెడార్, బల్గేరియాలలో కూడా కమ్యూనిస్టు పార్టీల పక్షత్వం పెరిగినట్టు ఆ నివేదికలో తెలియజేశారు.

లిన్-పియావో తొలగింపు ఏవిధంగా జరిగింది?

అమెరికా గూఢచారిశాఖ వెలడించిన విశేషాలు

వాషింగ్టన్, జులై 14 — ప్రధాని చౌఎన్‌లైతోను తదితర ఉదారవాద పౌర అధికారులతోను చేతులు కలపడం ద్వారా తీవ్రవాదులు, గత సంవత్సరం సెప్టెంబరులో చైనా ప్రభుత్వంలో ఉన్నత పదవులలోనున్న రక్షణమంత్రి శ్రీ లిన్ పియావోను, ఇతర ఉన్నత సైనికాధికారులను వారి నాయకులనుంచి తొలగించగలిగారని అమెరికా గూఢచారి శాఖ నివేదికలో తెలియజేశారు.

1971 లో 89 ప్రసంగ కమ్యూనిస్టు పార్టీల బలాబలాలను గురించి సమర్పించిన 24వ వార్షిక నివేదికలో, 1960 సంవత్సరం మధ్యలో ప్రారంభమైన సాంస్కృతిక విప్లవం తరువాత మావో వారసుడుగా పేర్కొన్న శ్రీ లిన్ పియావో, ఇతర సైనికాధికారులతో పాటు పదవిచ్యుతులు కావడం చైనా అంతరంగిక వ్యవహారాలలో వచ్చిన పరిణామాలలో అత్యంత ముఖ్యమైనవి పేర్కొన్నారు.

వ్యవస్థలో మధ్యకు ముందు దేశ వ్యాప్తంగా అతితీవ్రవాద శక్తులకు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం జరిగింది.

చైనా నాయకత్వంలోని మరింత తీవ్రవాదులు వైఖరులు మార్చుకుని తీసుకురావడానికి శ్రీ చౌఎన్‌లైతో చేతులు కలపడం ద్వారా పరిస్థితులు తమ రాజకీయ హోదాను పెంచుకోగలిగినట్లు కనిపిస్తున్నదని ఆ నివేదికలో తెలియజేశారు.

1970 లో ప్రారంభమైన తీవ్రవాద వ్యతిరేక ప్రచారం కలిపివేశారు. కాని, 1971 లో మరింత తీవ్రంగా పునఃప్రారంభించారు. కాని, శ్రీ లిన్ పియావోను పదవినుంచి తొలగించిన తరువాత పెద్దెంబరులో ఆ ప్రచారం కలిపివేశారు.

పాంథ్యవృతిక విప్లవం సందర్భంలో శ్రీ చౌ ఎన్‌లైకి, ఇతర ఉదారవాదులకు వ్యతిరేకంగా కుట్ర పన్నారన్న ఆరోపణకు గురైన "పే 16 గ్రూపు"ను బహిష్కరించి తొలగించేశారు ఆ ప్రచారం పోయి ఆ నివేదికలో పేర్కొన్నారు.

చైనా నాయకత్వం మార్పులపై అమెరికా విదేశాంగశాఖ బహిరంగంగా వ్యాఖ్యానించడం ఇదే మొదటి సారి. ఆయం అంతకు ముందు వ్యాఖ్యానించడానికి నిరాకరిస్తూ వచ్చింది.

వియత్నాం విషయం సందర్భంలో శ్రీ చౌ ఎన్‌లైకి, ఇతర ఉదారవాదులకు అమెరికా గూఢచారి శాఖ నివేదికలో తెలియజేశారు.

భారత కమ్యూనిస్టులు

1971 మార్చిలో జరిగిన ఎన్నికలలో విజయం సాధించడం ద్వారా భారత కమ్యూనిస్టులను కాంగ్రెసు పార్టీ పూర్తిగా కుదిపివేసిందని, మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ కాని, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కాని కొంతకోలేకపోయాయని ఆ నివేదికలో పేర్కొన్నారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో విభేదాలు రావడంతో 1971లో బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ దెబ్బతిన్నది.

సింహళం, పశ్చిమ బెంగాల్, ఇటలీలలో కమ్యూనిస్టు పార్టీల పక్షత్వం పెరిగింది బ్రిటన్, ఈక్వెడార్, బల్గేరియాలలో కూడా కమ్యూనిస్టు పార్టీల పక్షత్వం పెరిగినట్టు ఆ నివేదికలో తెలియజేశారు.

జీవవాక్కు

భూకమతాల పరిమితులు: మహిళలకొక మనవి

ఆర్థిక, సామాజిక, వ్యవహారిక రంగాలలో పురుషులతో పాటు అనేకానేక హక్కులను సమ సమానంగా స్త్రీలు సాధించుకొన్నారు.

తమ విద్య అభివృద్ధిని ఆకాంక్షించి తల్లిదండ్రులు స్త్రీకి వ్యక్తిగతంగా వినియోగించుకుంటుకొనేందుకు ఇచ్చిన ఆస్తిని నేడు భూకమతాల పరిమితి చట్టం పేర కుటుంబానికి ఒక నిర్వచనాన్ని కల్పించి, ధర్మబద్ధాలను త్రుంచివేసి స్త్రీ దత్తాన్ని పురుషదత్తాన్ని ఏకం చేయబోతున్నారు.

సమాజంలో వ్యక్తిగా తనకుగల హక్కులు, తన ఆస్తిపైన తనకుగల హక్కులు ఈ రెండు హక్కులను స్త్రీ కాపాడుకొంటూ స్వతంత్రంగా పెరిగిపోవలసిన ఈ సమయంలో, స్త్రీకుగల అన్నింటికన్న ముఖ్యమైన వ్యక్తిగత ఆస్తిహక్కు స్త్రీకు పుంజుకోలేదు.

అస్తులపై స్త్రీకుగల ప్రత్యేక హక్కులను తుడిచివేసి, స్త్రీ పరువును, పురుషదత్తాన్ని ఏకంచేసి, ప్రభుత్వం స్త్రీకి స్త్రీ పురోగమనానికి, అభ్యుదయానికి, స్వాతంత్ర్యానికి ప్రధాన ఆస్తిగల స్త్రీ దినంపైగల హక్కులను రద్దుచేస్తున్నది.

స్త్రీలంతా ముక్కచెవ్వలవారని తమ పైనడుపలతాన్ని గురించి వారి అభివృద్ధికి కావలసిన అస్తులనుంచి వారి మెండు ప్రతుకు తెరువు గురించి ఎటు ఆలోచిస్తున్నారో తెలియదు.

పతి పిల్లలకు ఎహస్యాను కల్పించి ఎట్టి బాధను ప్రభుత్వం కల్పించడమన్నదో తెలియలేదు.

పురుషులతోపాటు స్త్రీలకు లభించి వున్న అన్ని హక్కులతోపాటు లోగా స్త్రీలు ప్రత్యేకించి ఇచ్చిన స్త్రీ దినాన్ని పంచుకోవడానికి స్త్రీకు కలిసి కట్టుగా ప్రభుత్వానికి విన్నవించవలసి వున్నది

అస్తుల సమాన్యలు అగి స్త్రీకుగల ఆస్తి హక్కును రద్దుచేసినందు స్త్రీలకు స్త్రీలే గుర్తించరు.

రానున్న బూసంస్కరణలలో అస్తులపై స్త్రీకుగల వ్యక్తిగత హక్కులను రద్దుచేయకముందే మహాజనాలంతా కలసి నడచి వారి హక్కులను వారు సంరక్షించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు జరిపి మహిళా సమాజం వ్యక్తిగా తాము పొందివున్న స్త్రీ దినాన్ని రద్దు అయ్యేటంత చేయకూడదని తీర్మానించి ఆ తీర్మానాలను ప్రభుత్వంవారికి అందజేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

వి. ఆర్. జి. కె ఎం

సబ్ ఇన్‌స్పెక్టర్ల నియామకం పద్ధతిపై అసెంబ్లీలో విమర్శ

హైదరాబాద్, జులై 14—

రాష్ట్రంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ల నియామకం పద్ధతిని నేడు అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ప్రస్తుత పద్ధతి అనేక వేల మంది ఉద్యోగార్థులను ఇక్కట్లపాలు చేస్తున్నదని, కొన్ని వేలమంది అభ్యర్థులను ఒక రిటైరు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ ఇంటర్వ్యూ చేసి, వారి యోగ్యతలను నిర్ణయించలేరని, అందువల్ల డి.ఐ.జి. హోంశాఖ కార్యదర్శి, పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యుడు, మరొకరుండు అధికారులతో కొత్తగా ఒక బోర్డును ఏర్పాటుచేసి, ఆ బోర్డు ద్వారా అభ్యర్థులను ఎన్నికచేయాలని, మొదట వ్రాతపరీక్ష పెట్టి, అందులో నెగ్గిన వారిని మాత్రమే ఇంటర్వ్యూ చేయాలని, ఈ విషయమై ఒక పాదాన తీర్మానం ప్రతిపాదిస్తూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి సూచించారు.

అన్ని జిల్లాలనుంచి కొన్నివేల మంది అభ్యర్థులు హైదరాబాద్‌కువచ్చి ఇంటర్వ్యూకు హాజరుకావడం అభ్యర్థులకు అనవసర వ్యయమని ఒక డి.ఐ.జి. ఇన్స్పెక్టరు వేలమందిని ఒక్కొక్కరిని అర్ధనిమిషంలో పరీక్షించి వారి యోగ్యతలను నిర్ణయించడం వల్ల సెలక్షన్ వ్యర్థమైనదనీ, అందువల్ల లిఖిత పరీక్ష పెట్టి అందు నెగ్గినవారిని మాత్రమే ఇంటర్వ్యూకు పిలవాలని శ్రీ నారాయణరెడ్డి అన్నారు.

హోం మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు సమాధానం చెబుతూ, రాగల ఈ ఉద్యోగానికి దరఖాస్తులు ఉంచినపుడు శరీర దారుఢ్యం విషయం శరీర పాటవ పరీక్ష కనిన అర్హతగా వుండేదని ఇప్పుడు ఆ నిబంధనను తొలగించి, దరఖాస్తులకు కర్రేంకెను గడువు ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని అన్నారు.

సబ్‌ఇన్‌స్పెక్టరు పెక్షన్ డి.ఐ.జి. ఒక్కరే చూడడంలేదు. ప్రస్తుత పెక్షన్ ఒక్కొక్క ఉద్యోగార్థి నుంచి కొందరు 10 మంచి 15 వేల దాకా వసూలు చేస్తున్నారని నగరమంతా చెప్పుకొంటున్నారని పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యుడు శ్రీ సయ్యద్ హసన్ చెప్పారు.

అన్యాయమైన ఆరోపణలు చేయవద్దని స్పీకర్ రూలింగ్ ఇవ్వగా ఆరోపణలు రుజువు చెయ్యాలంటే శ్రీ హసన్ అన్నారు.

"మీరేదైనా ఆరోపణలు చేయ తలచుకున్నట్లయితే ముందు నిష్పక్షపాతానికి అధారాలు నాకు చూపండి. అప్పుడు అనుమతిస్తాను. అస్పష్టమైన ఆరోపణలు మాత్రం చేయకండి" అని స్పీకర్ సంహా ఇచ్చారు.

అస్పష్టత ఏమీ లేదనీ ఇది నగరంలో అందరికి తెలిసిన విషయమేనని శ్రీ హసన్ అన్నారు.

ఇది బహిరంగ రహస్యమని పబ్లిక్ నాయకుడు శ్రీ పాలాటిడ్రీస్ ఉబ్రాసీ అన్నారు.

పలుకుబడివున్న వారికి ఉద్యోగాలిస్తున్నారని, ఇంటర్వ్యూలో యోగ్యతను నిర్ణయించడం లేదని శ్రీ డి. వెంకటేశం అన్నారు.

స్పీకర్ దానిపై తర్కను ముగింపుచేస్తూ మరో అంశాన్ని పరిశీలనకు తీసుకున్నారు.

అసెంబ్లీలో విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి ప్రకటన

ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 13— ఆంధ్ర ప్రొవిన్షియల్ విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం, విద్యుచ్ఛక్తిశాఖతో ఒకప్పందం కుదుర్చుకున్నదని ఆ ఒప్పందం అమలు పుచ్చుకోకాలం యూనియన్ ఏ కోరిక కోరకుండా వుండడానికి అంగీకరించిందని ఇటీవల అసెంబ్లీలో విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి చేసిన ప్రకటనపట్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆశ్చర్యం వ్యక్తపరిచారు.

ఏ కోరికను కోరకుండా వుండేందుకు తాము ఒప్పందం కుదుర్చుకోలేదని ఆయన స్పష్టంచేశారు.

సింధ్ రాష్ట్రం ముఖ్యమంత్రి మార్పు!

కరాచి, జులై 14— సింధ్ రాష్ట్రం ముఖ్యమంత్రి ముంతాజ్ అలీ దిదోను ఆయనవిస్తుంచి తొలగించి ఖురాం ఖుర్షీదా జత్ యిని నియమించవచ్చునని కరాచి దిన పత్రిక వార్త ప్రచురించింది.

రాష్ట్ర గవర్నరీను కూడా మారుస్తారని ఆ పత్రిక వ్రాసింది.

ఈ నియమకాలను పదివీచ్యుతులను చేయాలని సంఘాలు, పిలుపునిస్తూ, వాయవ్య సరిహద్దు రాష్ట్రాల ప్రజలు కోరారని తెలుస్తున్నది.

"పట్టణ ప్రాంతం స్థలాలను సమాజపరం చేయాలి"

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాల గృహ నిర్మాణ శాఖ మంత్రుల సిఫారసు

న్యూఢిల్లీ, జులై 13— దేశంలోని అన్ని పట్టణాలలోగల స్థలాలు సమాజపరం కావాలని రాష్ట్రాల గృహ నిర్మాణ మంత్రులు ఏకగ్రీవంగా ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

ఇక్కడ రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశం నేడు ముగిసింది. ఈ సందర్భంలో గృహ నిర్మాణశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ఇలా అన్నారు:

"ఇంతవరకు ఈ సమావేశం సాధించిన పెద్ద విజయం ఇదే. ఈ సమస్యలోని అన్ని అంశాలపైన చర్చ జరుగుతున్నది. అన్ని రాష్ట్రాల మంత్రులు తమ తమ పాలసీ సిద్ధాంతాలు ఎత్తివేసి స్థలాలు సమాజపరం కావాలని ఏకగ్రీవంగా సిఫారసుచేశారు.

అలా సమాజపరం చేయడానికి వివిధ పద్ధతులను రూపొందించడానికి కేంద్రంలో పరిశీలక బృందాన్ని ఏర్పరచమించారని ఆయన తెలియజేశారు.

అయితే ప్రణాళిక రచనలో స్థలాలకి సంబంధించిన అంశాలతోబాటు ఆర్థిక సంబంధమైన అంశాలకు సమన్వయం అవసరమని మంత్రుల సమావేశంలో స్పష్టమైందని శ్రీ గుజ్రాల్ అన్నారు.

అభివృద్ధి చెందుతున్న నగరాలలో టౌన్ పాన్సర్స్ గృహ నిర్మాణశాఖలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎదుర్కొనడానికి ఇటువంటి సమన్వయం అవసరమని రాష్ట్రాల మంత్రులు భావించారని ఆయన పేర్కొన్నారు.

పట్టణ ప్రాంతాల విషయంలో జాతీయ విధానాన్ని త్వరలో రూపొందించాలని ఈ సమావేశం సిఫారసు చేసింది.

అంతేకాదు, మరికొన్ని ఇతర చర్యల ద్వారా మెట్రోపాలిటన్ నగరాల అభివృద్ధిని అదుపులో వుంచడానికి ఈ విధానం అవకాశం కల్పిస్తుంది.

గ్రామీణ ప్రాంతాలలో భూములు లేని కార్మికులకు నివేశనస్థలాలను కేటాయించే పథకం గురించి ప్రస్తావిస్తూ వచ్చేవారం ఇక్కడ జరగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో పరిశీలన జరుగుతుందన్నారు.

భారత స్వాతంత్ర్య రజతోత్సవ సంవత్సరంలోగా ఎలా వచ్చే అయిదేళ్లలోగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్న సమస్యపై ముఖ్యమంత్రులు నిర్ణయిస్తారని మంత్రి శ్రీ గుజ్రాల్ పేర్కొన్నారు.

ఈ సంవత్సరం. వచ్చే సంవత్సరం గృహనిర్మాణ శాఖ క్రింద నిర్మించిన గృహాల సంఖ్య ఎంత వుంటుందోన్నది రాష్ట్రం తెలుపజేయాలని ఆయన పేర్కొన్నారు.

"ఈ సమస్యకుగల ప్రాముఖ్యత దృష్ట్యా ప్రతిరాష్ట్రం 25 శాతం నిధులను ఇవ్వాలి. సమర్పించబడిన పథకాలను ప్రభుత్వం పరిశీలించి ఆమోదించేలాగా పథకాలలోని మార్పులకు అనుగుణంగా పథకాన్ని అమలుపర్చడానికి గాను రాష్ట్రప్రభుత్వాలు తమ గృహనిర్మాణ శాఖకు నిధులు 25 శాతం కేంద్రానికి ముందుగానే ఇవ్వాలని ఆయన సూచించారు.

11 మెట్రోపాలిటన్ నగరాలలో మురికివాడల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నాలుగు వందలకోట్ల సహాయం చేయడానికి పథకం ప్రవేశపెట్టనందుకు ఈ సమావేశంలో మంత్రులు హర్షం ప్రకటించారు.

ఈ పథకం వచ్చేవరకు రాష్ట్రాలకు కూడా ఇదేవిధంగా సహాయంచేయాలని సూచించింది. ఈ సిఫారసుతో కేంద్రం సహాయం పొందే నగరాలసంఖ్య 25 కి పెరుగుతుంది.

అనంతపురం జిల్లా రిగ్గులు తెలంగాణాకు బదిలీ

ప్రభుత్వ వైఖరిపట్ల రాయలసీమ శాసనసభ్యుల తీవ్ర విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 13— అనంతపురం జిల్లాలో రిగ్గులను తెలంగాణా ప్రాంతానికి బదిలీచేసేందుకు రాయలసీమకు చెందిన సభ్యులు నేడు విరుచుకుపడ్డారు.

రిగ్గుల కేటాయింపుకు సంబంధించిన అంశంపై ఈ విధమైన వచ్చింది.

శ్రీ ఎమ్. వెంకటరెడ్డి అడిగిన ప్రశ్నకు చేనేత శాఖ మంత్రి శ్రీ జి. రామారావు మునిసిపల్ మంత్రి శ్రీ పరిపూర్ణ సమాధానమిస్తూ అనంతపురం జిల్లాలో రిగ్గులను ఇరిగేషన్ పనులకోసం మంచినీటి బావుల త్రవ్వకానికి ఉపయోగించలేదనీ, తెలంగాణాలో తీవ్రమైన దుర్భిక్షం ఏర్పడినందువల్ల రిగ్గులు అవసరమవడంతో వాటిని తెలంగాణా ప్రాంతానికి బదిలీచేశామని అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. విశ్వనాథ్ మాట్లాడుతూ, మంత్రి ప్రకటన పత్యదూరమైనదనీ, అనంతపురం జిల్లాలో రిగ్గులను మంచినీటికి ఉపయోగించారని ఆయన ఉద్ఘాటంగా శ్రీ డి. వెంకటరెడ్డి అన్నారు.

అనంతపురం నుంచి రిగ్గులను మార్చడానికి ఇదివరకు ఎల్లమగోదావరి జిల్లాలోగల రిగ్గులను తెలంగాణాకు పంపించివుండవలసిందని శ్రీ శ్రీకృష్ణ, శ్రీ ఎ. శ్రీరాములు పేర్కొన్నారు.

టౌన్‌షిప్పులు ఏర్పాటుచేసే విషయమై మరొక ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎం. వెంకటరత్నం మంత్రి శ్రీ హయగ్రీవాచారి సమాధానానికి అభ్యంతరం చెప్పారు.

"అధ్యక్షా, మొన్నటి రోజులలో ఇంగ్లీషు రావిశాస్త్రి యస్.వి.జోగారావు అని మూడు మాటలల సమాధానం చెప్పేవాళ్ళు. ఈ రోజులలో మంత్రులు లేదు. లేదు అని రెండే రెండు ముక్కలలో సమాధానం చెబుతున్నారు" అని విమర్శించారు.

విద్యుచ్ఛక్తికార్మికుల కోర్కెల పరిశీలన

20 వ తేదీన ఉన్నతస్థాయి సమావేశం

విశాఖపట్నం, జులై 14— విద్యుచ్ఛక్తి కార్మికుల కోర్కెలను గురించి చర్చించడానికి వచ్చే గుడువారంనాడు ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నారు.

12 జిల్లాలలో పనిచేస్తున్న 35 వేల మంది కార్మికులు జులై 25 నుంచి నిరవధిక సమ్మె చేయగలమని ప్రకటించారు.

విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం ప్రాంతీయ కార్యదర్శి శ్రీ దిద్దాలరావు నిన్నటి మాట్లాడుతూ 20వ తేదీ జరగనున్న సమావేశం. విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి ఎలక్ట్రిక్ వర్కర్స్ శాఖ కార్యదర్శి, విద్యుచ్ఛక్తి సంస్థ, లేబర్ కమిషనర్, ఉద్యోగుల ప్రతినిధులు పాల్గొనగలరని తెలియజేశారు.

కార్మిక మంత్రి హెచ్చరికపట్ల శ్రీ పి. ఎం. నాయుడు హర్షం

హైదరాబాద్, జులై 14— కార్మికుల సంక్షేమం మూసివేయగలమని అయా సంస్థల యజమానులు బదిలీపరులకు వ్యతిరేకంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య ఇటీవల అసెంబ్లీలో చేసిన హెచ్చరికపట్ల ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎం. నాయుడు హర్షం ప్రకటించారు.

ఇది సకాలంలో ప్రభుత్వంనుంచి వచ్చిన హెచ్చరిక, ఉద్యోగులపై దీని ప్రభావం వుంటుందని అయన పేర్కొన్నారు.

జులై 15వ తేదీ నుంచి ఆరోగ్య శాఖ డైరెక్టర్ కార్యాలయంఎదుట ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 14— ఆరోగ్య మంత్రి సమక్షంలో సంయుక్త సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా తమ సంఘం ఖమ్మం జిల్లా శాఖ కార్యదర్శిని ఖమ్మంనుంచి అదిలాబాద్‌కు బదిలీ చేసినందుకు వైద్యశాఖ అధికారుల ఎసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ శాఖ వేదిక ప్రకటనలో పేర్కొంది.

వైద్య ఉద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకోసం ఈ నెల 15వ తేదీ నుంచి ఆరోగ్య శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష ప్రారంభమౌతుందని, తదుపరి అన్ని ఆస్పత్రులలోను ప్రదర్శనలు, సమ్మెలు జరుగుతాయని కార్యదర్శి శ్రీ జి. రామచందర్ పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంతంలోని ఆంధ్ర టీచర్ల బదిలీ

సంకుచిత దృష్టితో చూడరాదని శాసనసభ్యులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 14—

తెలంగాణానుంచి ఆంధ్రప్రాంతానికి కొందరు ఉపాధ్యాయుల బదిలీని సంకుచిత దృష్టితో చూడరాదనీ, తెలంగాణా ఆందోళనలనాటి పరిస్థితుల దృష్ట్యా చూడాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాష్ట్ర అసెంబ్లీలో సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఒకప్రశ్నకు జవాబు సందర్భంగా తరగజేసుకుని. తెలంగాణాలో ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న ఆంధ్రులలో కొందరు పూర్తి అర్హత కలిగినవారు కారని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాపరిషత్తులు, సంస్థలు పనిచేయు వివిధ కార్యదర్శులవల్ల వారిని నియమించిందనీ, ఈ విషయాలు సాధిక సంస్థలు ప్రభుత్వానికి తెలియజేయవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. అయితే తమ ప్రాణానికి ప్రమాదం ఎప్పుడేందని వారు భావించి తరుణంలో ఆంధ్ర ఉపాధ్యాయులను వారి ప్రాంతానికి బదిలీ చేయడం జరిగిందని ఆయన అన్నారు, ఈ మొత్తం అంశం అప్పటి అసెంబ్లీ తర్కించిందని ఆయన చెప్పారు.

1969 జనవరి 19 వ తేదీన తుదిరిన పెద్ద సమస్యల ఒప్పందం ప్రకారం తెలంగాణా నుంచి బదిలీ అయినవారికోసం పరిమితికి మించిన ఉద్యోగాలు సృష్టించడం జరిగింది. అర్హతలేని ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వారినికూడా ఉద్యోగాలలో చేర్చడం జరిగింది. ఇదంతా మానవత దృక్పథంతో జరిగింది అని ఆయన చెప్పారు.

పరిమితి మించిన ఉద్యోగాలలో సంవత్సరం జరిగింది, నిరవధికంగా వాటిని నిలవడం సాధ్యం కాలేదని, కాంట్రాక్టు ప్రయోజనం కోసమే వాటిని సృష్టించడం దీనికి కారణమని ముఖ్యమంత్రి చెప్పారు.

దీనికి పరిష్కారం మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించడమేనని, ఆంధ్ర ప్రాంతంలోని జిల్లా పరిషత్తులు ఈ పని నిర్వహించినవని ఆయన చెప్పారు. దీనికి ఉదాహరణగా నెల్లూరు జిల్లా జిరిషత్, కొన్ని పాఠశాలల స్థాయి పెంచిందని ఆయన చెప్పారు.

పరిమితికిమించిన ఉద్యోగాల సృష్టివల్ల కొత్తవారికి ఉద్యోగావకాశాలు మృగ్యమైనాయన్న కారణంతో మొత్తం సమస్యలను తిరగదోడడం సబబుకాదని ఆయన చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో కొత్తగా సృష్టించబడిన రెండువేల ఉద్యోగాలలో పరిమితి మించిన ఉద్యోగులు వుండరాదని శ్రీ ఎ. శ్రీరాములు సూచించారు. దీనికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

తెలంగాణా ఆందోళన మూలంగా ఆంధ్ర ప్రాంతానికి బదిలీచేయబడిన వారి సంఖ్య 910 అని విద్యామంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి, శ్రీ సి. సీతారామారావు ప్రశ్నకు జవాబుగా చెప్పారు. అయితే ఇంతవరకు పరిమితికి మించి సృష్టించిన ఉద్యోగాలు 350 మాత్రమేనని ఆయన చెప్పారు.

కొత్త అభ్యర్థులకు కలిగిన ఇబ్బందులను గురించి ఎదురైన సమస్యలు పిల్లాడు చేశారు. వారికి ఉద్యోగావకాశాలు లేకుండా పోయాయని అన్నారు.

ఆంధ్రప్రాంతంలో పనిచేస్తున్న తెలంగాణా ఉద్యోగులను వారి ప్రాంతానికి బదిలీచేయాలని శ్రీమతి ఈశ్వరీబాయి సూచించారు.

కోళ్ళపెంపకం నిపుణుల సమావేశాలు

హైదరాబాద్, జులై 14— కోళ్ళ పెంపకం, గ్రుడ్ల పరిశోధన పథకం జాతీయ రాష్ట్రాలు రెండవ సమావేశాలు నిన్న ఇక్కడ ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలు మూడురోజులపాటు జరుగుతాయి.

తొలి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. సామీ, ప్రసంగిస్తూ, పంచవర్ష ప్రణాళికలో అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి జాతికి అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి వారికి ఒకకోడి అనేది తమ నినాదమని అన్నారు.

వైద్యశాఖ ఉద్యోగుల నిరాహారదీక్ష

జులై 15వ తేదీ నుంచి ఆరోగ్య శాఖ డైరెక్టర్ కార్యాలయంఎదుట ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 14— ఆరోగ్య మంత్రి సమక్షంలో సంయుక్త సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా తమ సంఘం ఖమ్మం జిల్లా శాఖ కార్యదర్శిని ఖమ్మంనుంచి అదిలాబాద్‌కు బదిలీ చేసినందుకు వైద్యశాఖ అధికారుల ఎసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ శాఖ వేదిక ప్రకటనలో పేర్కొంది.

వైద్య ఉద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకోసం ఈ నెల 15వ తేదీ నుంచి ఆరోగ్య శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష ప్రారంభమౌతుందని, తదుపరి అన్ని ఆస్పత్రులలోను ప్రదర్శనలు, సమ్మెలు జరుగుతాయని కార్యదర్శి శ్రీ జి. రామచందర్ పేర్కొన్నారు.

జులై 26వ తేదీన ప్రధాని శ్రీమతి గాంధి హైదరాబాద్ రాక

హైదరాబాద్, జులై 14— దక్షిణ మండలి సమావేశానికి అధ్యక్షత వహించే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ నెల 26 వ తేదీన హైదరాబాద్ వస్తున్నారు.

సోషలిస్టు పార్టి రాష్ట్రశాఖ సమావేశం

హైదరాబాద్, జులై 14— సోషలిస్టు పార్టీ రాష్ట్ర శాఖ కాంగ్రెసులో విలీనమయ్యే విషయం తర్చించేందుకు ఈ నెల 15, 16 తేదీలలో ఇక్కడ సమావేశమౌతున్నది.

ఆ సమావేశంలో దేశంలో వున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితిని తర్చించడం జరుగుతుంది.

నల్లగొండ జిల్లాలో కుటుంబనియంత్రణ కార్యక్రమం

కలెక్టర్ వివరణ

నల్లగొండ, జులై 14— నల్లగొండ జిల్లా కుటుంబ నియంత్రణ సమితి సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. పరియన్న అధ్యక్షతన జరిగినది. 1971-72లో కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు 67 వందలు జరిగినట్లు శ్రీ పరియన్న చెప్పారు 65 వేల కండోమ్స్ పంపిణీచేసినట్లు చెప్పారు.

లక్ష్యం నెరవేరనందుకు సమావేశంలో రైసంతృప్తి వ్యక్తమయింది. 1972-73 లో అంటే పెద్ద ట్యూబెక్టమీ శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి నెలా రెండు వందాయితీ సమితులలో చిన్నతరహా వేసెక్టమీ శిబిరాలు నిర్వహించాలని కూడా నిర్ణయించారు.

ఎస్.జి.ఓలలో దంపతులు వార్షిక తిరగతి ఉద్యోగులలో దంపతులు అంతగా వేయాలని నిర్ణయించారు.

భూసంస్కరణల సదస్సు

నల్లగొండ, జులై 14— నల్లగొండ జిల్లా కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన ఈ నెల 25, 26 తేదీలలో ఇక్కడ భూసంస్కరణల సదస్సు జరుగుతుందని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి.హెచ్ గోపాలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సదస్సును రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీ పి. నరహరిరెడ్డి అధ్యక్షతవహిస్తారనీ, దీనిలో రాష్ట్ర మంత్రులు శ్రీ జి. రామారావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. వి. రాజు పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

శ్రీ ఎం. ఆర్. కృష్ణ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక

హైదరాబాద్ జులై 13— మాజీ ఆర్థిక మంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ నేడు అసెంబ్లీ మోజారిటీ సభ్యుల నుంచి రాజ్యసభకు ఎన్నికయినట్లు ప్రకటించారు.

శ్రీ డి. సంజీవయ్య మృతివలన ఖాళీ ఏర్పడింది. శ్రీ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

"జిల్లా పరిషత్తులను పునర్వ్యవస్థీకరించాలి"

(1 వ పేజీ తరువాయి

గ్రామంలో దాదాపు సగంమంది ఉద్యోగులు జీతభత్యాలకు అప్పు అయిపోతున్నారని, మిగతా సగమైనా అభివృద్ధి పనులకు సక్రమంగా అప్పుకావడంలేదు. దాని సొమ్ము దుర్వినియోగమై పోతున్నదని శ్రీ కె. రంగదాస్ (పి ఎస్) నేడు అసెంబ్లీలో వందాయితీలపై చర్చ ప్రారంభిస్తూ వివరించారు.

ఎరిక్సులివరచిన మంచినీటి పథకాలు త్వరగా అమలుపరచాలని అయన కోరారు.

ఎనర్ ఇరిగేషన్ పనులకు కేటాయింపు కేవలం నామ మాత్రంగా వున్నదనీ, నిధుల కొరతతో తెలిపోయిన చెరువు మరమ్మతు ప్రభుత్వం మరమ్మతు చేయించడలక పోతున్నదని శ్రీ రంగదాస్ చెప్పారు.

గ్రామీణ ఉపాధికల్పన కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు వందాయితీలకు సంస్థలకు దుబారాగా, విచ్చలవిడిగా ఖర్చుపెట్టేస్తున్నారనీ, మట్టి రోడ్డుపనులు జరిపారని, అని అన్నారు. పాత రోడ్డుపనులు కూడా మిగులకుండా పోతాయని, ఈ విధంగా సొమ్మంతా దండగై పోతున్నదనీ, దుర్వినియోగమైపోతున్నదనీ అయన విమర్శించారు.

ఉపాధ్యాయులను బదిలీచేసే అధికారాన్ని సమితి అధ్యక్షుల, పరిషత్ అధ్యక్షుల నుంచి తీసివేయాలని మంచిదేనని, ఇందుకు సంబంధించిన ఉత్తరువును ప్రభుత్వం అమలు పరిచాలనీ అయన కోరారు.

వందాయితీలకు, పరిషత్ సంస్థలకు ఏదు ఎమోలుమెంటు సంస్థలని దాన్ని పునర్వ్యవస్థీకరించడం అవసరమన్న ఇది చిరకాల కోరిక ఈ సంస్థను రద్దు చేయాలని అయన సూచించారు.

సమితులు, పరిషత్‌లను రద్దు చేస్తారో లేదో, అమోమయంలో ఉంచకుండా ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని అయన కోరారు.

శ్రీ పుల్లారెడ్డి ప్రసంగం

శ్రీ పాగా పుల్లారెడ్డి (కాం) మాట్లాడుతూ విద్యా సంస్థలు వందాయితీ సమితులకు అప్పగించిన తరువాత విద్యా ప్రమాణాలు తగ్గిపోయాయంటూ. వీటిని వందాయితీ రాజ్ నుంచి తప్పించి, ప్రభుత్వమే నిర్వహించాలని అయన విజ్ఞప్తిచేశారు

వందాయితీరాజ్ శాఖ కేటాయింపులో మూడింట ఒకవంతు నిధులు మీద ఇచ్చి అప్పుతున్నదంటూ. దీనివల్ల ఎంతో ఒక వంతుకైనా తగ్గించాలని అయన సూచించారు.

గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కేటాయించే నిధులను నేరుగా వందాయితీలకు ఇవ్వకుండా, సమితులద్వారా ఇవ్వడం వల్ల, సమితులలో గ్రూపువాదం కారణంగా వారు వందాయితీలకు సమానంగా నిధులు కేటాయించడంలేదంటూ, ఇక మీదట నేరుగా వందాయితీలకే నిధులు అందజేయాలని అయన కోరారు.

వందాయితీ చెక్కులపై సర్పంచ్‌తో పాటు వి.డి.ఓ. గాని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గాని మరొక అధికారి గాని సంతకం పెట్టాలన్న నిబంధన అధికారులు దుర్వినియోగం చేస్తున్నారని శ్రీ పులా రెడ్డి సూచించారు.

సమితి అధ్యక్షుడు, వర్కుచార్జ్ వైస్‌చైర్మన్ పరిషత్ అధ్యక్షుడు, సమితి అధ్యక్షుడు, పరిషత్ అధ్యక్షుల ఎన్నికకు కొంగవంతమైన అవసరం లేకుండా చేసేసే పరిపాలన సక్రమంగా సాగుతుందంటూ ఈ అధ్యక్షులను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించే అవకాశం లేకుండా చేసి, వీరికి సర్వాధికారాలు ఇవ్వాలని అయన కోరారు. గతంలో జరిగిన అవకతవకలను సరిదిద్దడానికి వీలుగా ప్రభుత్వానికి ఈ సంస్థలను రద్దుచేసే విధంగా జిల్లాపరిషత్ కార్యదర్శులకు సర్వాధికారాలు ఇవ్వాలని కూడా అయన సూచించారు.

శ్రీ వెంకటేశం విమర్శ

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వి. వెంకటేశం మాట్లాడుతూ. గ్రామీణ అంబలం పథకం కార్యక్రమం మా ఎవరో కింద ఎగ్గిలిగుతుకు బావులు త్రవ్వకోడానికి ఒక్కొక్క దానికి 750 రూపాయలు వస్తుడీ ఇచ్చారు. బావులు త్రవ్వడం పూర్తిచేసిన తరువాత ఈ సొమ్ము ఇచ్చారు. ఇప్పుడు కేంద్రం అమోదించిందన్న కారణంతో ఈ నిధులు రాబట్టుతున్నారంటూ ఇది అక్రమమని విమర్శించారు.

చెరువుల మరమ్మతుకు పెడుతున్న ఖర్చు దండగై పోతున్నదనీ, కిటలపై మట్టిపోసే పథకం వచ్చినప్పుడు కొట్టుకుపోతున్నదనీ, దీనివల్ల ఖర్చులో మూడిరి ఒకేసారి ఇచ్చి ముందు రాతి అంచును నిర్మించి చెరువులోని ఒండ్రుమట్టిని తీయించాలని అయన సూచించారు.

స్వాతంత్ర్యానంతరం రాయలసీమలో ఒక చెరువు కట్ట కూడా నిర్మించలేదని అయన అన్నారు.

వందాయితీ రాజ్ సంస్థల క్రింద విద్యారంగం మోహాని నిమ్నాసర వ్యవహారంలాగా అయిపోయిందనీ, టీచర్లను బదిలీచేసే అధికారాన్ని సమితి అధ్యక్షుల నుంచి తీసివేసి ప్రభుత్వం కిత్తరువుకు చేసినా, చేతులు జిల్లా పరిషత్తు కాలూకాలో 93 మంది టీచర్లను ఒకేసారి బదిలీ చేశారని శ్రీ వెంకటేశం ఆరోపించారు

మంత్రి వి ఉత్తరువు జారీ చేసినా ఈ బదిలీలు అమలు జరిగిపోయాయని అయన అన్నారు.

యుద్ధ ఖైదీల పడుదల సమస్య, కాశ్మీర్ వివాదం

సిమ్లా ఒప్పందంపై చర్చ సందర్భంలో పాక్ అసెంబ్లీలో ప్రముఖంగా ప్రస్తావన

న్యూఢిల్లీ, జులై 13—

సిమ్లా ఒప్పందంపై పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో నేడు జరిగిన చర్చలో యుద్ధ ఖైదీల సమస్య, కాశ్మీర్ వివాదం గురించి సభ్యులు ప్రధానంగా ప్రస్తావించారు.

సిమ్లా ఒప్పందంపై పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ నేడు రెండవరోజు చర్చజరిగింది.

ఆజాద్ కాశ్మీర్ ముదాసిర్ హసన్ మాట్లాడుతూ కాశ్మీర్ వివాదాస్పదమైన ప్రాంతమని యుద్ధ విరమణ రేఖేనే అంతరాతీయ సరిహద్దుగా అమోదించడానికి చెప్పారు.

యుద్ధ ఖైదీల మార్పిడికి, కాశ్మీర్ సమస్యకు సంబంధంలేదని, అందువల్ల ఒప్పందం తమకు సంతృప్తికరంగా లేదని నేషనల్ అవామీపార్టీ సభ్యుడు శ్రీ అమీర్ దాకాని అన్నారు.

ఒప్పందాన్ని గట్టిగా సమర్థించిన డాక్టర్ హసన్ పాకిస్తాన్ తన వైఖరిని ఏ మాత్రం మార్చుకోలేదని అన్నారు. ఇండియా, పాకిస్తాన్ మధ్య అన్ని సమస్యలు పరిష్కారానికి ఆ ఒప్పందంలో ఒక పద్ధతి నిర్దేశించ

దిఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్

మచిలీపట్నం — తేదీ: 14-7-1972

వాటాదారుల 48 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో బ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. గోపాలరావుగారి ప్రసంగం

మహాశయులకు అభివందనాలు!

ఆంధ్రా బ్యాంకు 48 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన మీకందరికీ, డైరెక్టర్ల తరఫున, నా తరఫున హృదయపూర్వకమైన స్వాగతం ఇస్తున్నాను. ఈ అవకాశం నాకు లభించినందుకు నే నెంతో సంతోషిస్తున్నాను. 1971 వ సంవత్సరానికి సంబంధించిన డైరెక్టర్ల వివేదిక అదే చేయబడిన బాలెన్స్ షీట్, లాభనష్టాల లెక్కలూ, ఈ మధ్యనే మీకు అందచేయబడ్డాయి. బ్యాంకు పాటించిన అభివృద్ధి, పొందిన విజయా — గత రెండేళ్ళుగా మీరు గమనిస్తూనే వున్నారు. ఇవి మీకు సంతృప్తి నిచ్చి వుంటాయనే నేను నమ్మిస్తున్నాను.

అపూర్వ సంఘటనలు

అత్యంత ప్రాముఖ్యంగల రెండు సంఘటనలు 1971 వ సంవత్సరములో జరిగాయి. భారత రాజకీయ రంగాన్ని ఈ రెండు సంఘటనలూ బాగా ప్రభావితం చేశాయి. ఈ ప్రభావం, దాని అనుకూలవృద్ధి మీద కూడా ప్రసరిస్తుంది. ఇందులో ఒక సంఘటన ఎన్నికలు. రెండవ ప్రకరణం, శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం వల్లగల ప్రేమాభిమానాలూ, ఆదరణలపై విశ్వాసాన్నీ, ఎన్నికల ద్వారా రుజువుచేశారు, జాతీయ కాంగ్రెసుకు అఖండమైన విజయాన్ని సమకూర్చారు. ఇక రెండవ సంఘటన బంగ్లాదేశ్ విషయంలో భారతదేశం వహించిన పాత్ర ఇది గణనీయమైనదీ, చరిత్రాత్మకమైనదీ కూడా. మొదటి సంఘటనవల్ల — అనగా ఎన్నికలవల్ల — దేశంలో రాజకీయమైన, పరిపాలనా సంబంధమైన స్థిరత్వం ఏర్పడింది. దేశంలో, కట్టాలదగా వున్న నిడుపేద వర్గాలకూ, అట్టడుగు వర్గాలకూ, చెందిన ప్రజా జీవన పరిస్థితులు మెరుగుపడ్డానికి, వారి ఆర్థికస్థితిగతులు బాగుపడ్డానికి రాజకీయ, పరిపాలనా పరిత్యం బాగా అవసరం. మానవ శ్రమశక్తి నే ఇంతవరకూ, కనీసమే, ఎదిగిన విధంగా. సమాజంగా వారికొటి మంది ప్రజలు, ఒకానొక తూర్పు పాకిస్తాన్ నుండి, మన దేశానికి వలస వచ్చారు. ఇలా రావడంవల్ల, ప్రత్యేకించి పశ్చిమ బెంగాల్ ఎదుర్కొనవలసి వచ్చింది. వీరిలో ముఖ్యమైనవి మానవతకు, ఆరోగ్యానికీ సంబంధించినవి, కొటిమంది కాందిశీకుల రాకతో, మన ఆర్థిక రంగం తీవ్రంగా సంక్షోభితమయింది. ఈ సందర్భంలోనే పాకిస్తాన్ పక్షాలైన మన వీరోదులకు అభివందనాలు అర్పిద్దాం. దేశ రక్షణలో అసువులు బాసిన వీర జవానులకు జోహారులర్పిద్దాం! మీ బ్యాంకు, మీ బ్యాంకు ఉద్యోగులూ కూడా, జాతీయరక్షణవిధికి దూరిగా పరాకాష్ఠను సమర్పించి తమ కర్తవ్యాన్ని నిర్వహించారు.

ఆర్థిక రంగం:

ఆర్థికపరంగా, మన దేశానికి వలసావరణం. పాకిస్తాన్‌తో సంభవించిన యుద్ధం, మన దేశ ఆర్థిక వ్యవస్థమీద గట్టి దెబ్బతీయాయి. మనం అవలంబించిన విధానాల మూలంగా, విదేశాల నుండి మనకు లభిస్తున్న ఆర్థిక సహాయం చెప్పుకోతగినదంతగా తగ్గిపోయింది. వివిధ రకాల కారణాల మూలంగా, పారిశ్రామికాభివృద్ధి కూడా, కొంతగా, మందగించిందనే చెప్పుకోవాలి. 1971 జనవరి నుండి అక్టోబరు వరకూ అంటే 8 మాసాల కాలంలో పారిశ్రామికోత్పత్తులు 2% మాత్రమే పెరిగాయి. అంతకు ముందు సంవత్సరం ఇదే కాలంలో పారిశ్రామికోత్పత్తులు 5.5% దాకా ఉన్నాయి ఇక ఎగుమతులు రంగంలో కూడా, మనం అనుకొన్నంతగా సాధించలేకపోయాం. 1971వ సంవత్సరంలో, ఆహార ధాన్యాల రూపేణ మొత్తం మీద ప్రోత్సాహకరంగానే ఉన్నవి. ఆ సంవత్సరం 10 కోట్ల 80 లక్షల టన్నుల తిండి గింజలు పండాయి. వాటిలోని జాతీయ ఆదాయం 4% మాత్రమే. కాని ప్రణాళికాలక్ష్యం 5.5% దాకా మనం నిర్దేశించుకొన్నాం

వాణిజ్య బ్యాంకుల కమిషన్ వ్యవహారాలే మా. బాలా మార్చుకు వచ్చాయి. జాతీయం చేయబడిన బ్యాంకు నీ, రెండు లేదా మూడు, బ్యాంకులుగా పునర్వ్యవస్థీకరించాలనీ, ఈ బ్యాంకులకు అవిభక్త భాగం ప్రతిపత్తి ఉండాలనీ సిఫార్సు చేయబడింది. అంతేకాదు, ఈ రెండు మూడు బ్యాంకులను తొలగా, మరొక ఆరు బ్యాంకులు కూడా కలిసి బ్యాంకుల పర్యవేక్షణ అభివృద్ధి పరచడంలో, ప్రత్యేక కృషి చేయాలని కూడా సిఫార్సు చేయబడింది. ఈ నివేదిక, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ నివేదికలో ని అంశాలను అమలు చేసినప్పుడు, బ్యాంకింగ్ వ్యవస్థ కొత్త రూపురేఖలను సంతరించుకొంటుంది.

బ్యాంకింగ్ విధానాభివృద్ధి

సమీక్షించబడుతున్న 1971 వ సంవత్సరపు ఆర్థిక వివరాలను దృష్టిలో ఉంచుకొని చూస్తే బ్యాంకింగ్ విధానం ఉత్తమంగానే ఉన్నదనుకోవచ్చు. బ్యాంకులో డిపాజిట్ చేయబడిన ధనం 20.8% అధికంగా ఉంది. అంతకుముందు సంవత్సరం, ఈ అభివృద్ధి 14.6% మాత్రమే. మన దేశపు బ్యాంకుల చరిత్రనంతటినీ ఈ సంవత్సరం డిపాజిట్లు పెరిగినంతగా, ముమ్మరమైన అభివృద్ధి ఘటనాఎదరాగా చెప్పవచ్చు. ఈ సంవత్సరం ఒక వేయికోట్ల రూపాయలదాకా, ఈ పెరుగుదల ఉన్నది. మొత్తం డిపాజిట్ 6022 కోట్ల రూపాయలు. మీ బ్యాంకు డిపాజిట్లు 69.05 కోట్ల రూపాయలు నుండి 79.91 కోట్ల రూపాయలకు పెరిగింది. దేశం మొత్తంమీద పెరిగిన డిపాజిట్ల సరాసరి 20.8% అయితే, మీ బ్యాంకు, 22.81% అభివృద్ధిని సాధించింది

1970 వ సంవత్సరంలో బ్యాంకింగ్ పరిస్థితి ఇచ్చిన అవకాశం 23.1% నుండి 1971 లో 11.6% తగ్గిపోయాయి. ఇక మీ బ్యాంకులో 1970 వ సంవత్సరం 46.23 కోట్ల రూపాయలు డిపాజిట్లు ఇవ్వగా, 1971 వ సంవత్సరంలో 62.48 కోట్ల రూపాయలు డిపాజిట్లు మంజూరు చేయడం జరిగింది. అంతకుముందు సంవత్సరంకన్నా, 1971 లో సాధించిన అభివృద్ధి 18.8% అధికం.

అతిగా అప్పులను మంజూరు చేయకపోవడం, వివిధ విధానాలద్వారా, రిజర్వు బ్యాంకు అదుపు చేయగలిగింది. కొన్ని సందర్భాలలో, అడ్డగించింది కూడా. బ్యాంకు పడి 5% నుండి 6% పెరిగింది. లిక్విడిటీ రేషియో 33% నుండి 34% పెరిగింది. డిపాజిట్లను పేరేరించడంలో బ్యాంకులకు ప్రోత్సాహకంగా వుండేందుకుగాను, కొన్నిరకాల డిపాజిట్లపైన, వడ్డీ 1/4% నుండి 1½% వరకు పెంచబడింది.

ఈ సంవత్సరం మీ బ్యాంకు పెట్టిన పెట్టుబడులు, అంతకుముందు సంవత్సరం కన్నా 10.33 కోటి రూపాయలు అధికంగా వున్నాయి. 1970లో బ్యాంకు పెట్టుబడి 27.09 కోట్ల రూపాయలు. కాగా 1971లో ఈ పెట్టుబడి 33.44 కోట్ల రూపాయలు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలకు, మీ బ్యాంకు యథాశక్తిగా సహాయపడుతూనే వున్నవి. ప్రభుత్వ యాజమాన్యంలో వి, ఎక్స్ఛేంజిబిల్ బోండు సైతం ఫైనాన్షియల్ కార్పొరేషనువంటి సంస్థలకు, న్యాయమైనంత అధికంగా, తన సహాయ సహకారాలను, మీ బ్యాంకు అందచేస్తున్నది.

"బ్యాంకు శాఖల విస్తరణ:

1970 వ సంవత్సరంలో, వాణిజ్య బ్యాంకులు 2187 కార్యాలయాలను ప్రారంభించాయి 1971 లో 1805 బ్రాంచీలను మాత్రమే ప్రారంభించాయి. మీ బ్యాంకు 1970 వ సంవత్సరంలో మొత్తం 18 బ్రాంచీలను ప్రారంభించింది. 1971 — సూచనంగా 24 శాఖలను తెరిచింది. ఇందులో గ్రామాలలో నూ, ఒక మాదిరి పట్నాలలోనూ ప్రారంభించిన శాఖలు 19 దాకా ఉన్నాయి మిగిలిన 5 శాఖలూ, నగర ప్రాంతాలలో ప్రారంభించబడుతుంది. గత సంవత్సరాంతానికి మొత్తం మనకున్న బ్రాంచీలు 240. ఇందులో 28 సందార కేంద్రాలు. వీటిలో 218 బ్రాంచీలు, మన రాష్ట్రంలోనే పనిచేస్తున్నాయి గ్రామాలలో నూ, చిన్న చిన్న పట్నాలలోనూ పనిచేస్తున్న బ్రాంచీలు 172. మరి 48 బ్రాంచీలు నగరాలలో, ఒక్క మన బ్యాంకు మాత్రమే పనిచేస్తున్నది.

ఈ సందర్భంలోనే, చెప్పుకోదగిన మరొక గొప్ప సంఘటన, న్యూఢిల్లీలో జరిగింది. మన బ్యాంకు ఒక శాఖ ప్రారంభించడం న్యూఢిల్లీలో ఇది — మన రెండవ బ్రాంచి. మా ప్రియతమ నాయకులు, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిగారు, 1971 జూలై మాసం, ఈ శాఖను ప్రారంభోత్సవం జరిగింది.

పరిశ్రమలలో ఎక్కువ మందికి ఆకర్షించేందుకు, గ్రామ ప్రాంతాలలోను, చిన్న పట్నాలలోను బ్యాంకులను నెలకొల్పడం అవసరం. పెద్ద పట్నాలలో బ్యాంకు శాఖలను ఏర్పరచడం కూడా అవసరమే. ఎక్కువ డిపాజిట్లను పేరేరించాలి గనుక. గత మూడు సంవత్సరాలలో, మీ బ్యాంకు సాధించిన అభివృద్ధిని దృష్టిలో వుంచుకొనితూ పే, పట్టణ ప్రాంతాలలోను, పెద్ద పెద్ద నగరాలలో మీ ఇంకా ఎక్కువ శాఖలను ప్రారంభించవలసిన అవశ్యకత ద్యోతకమవుతుంది. ఈ విస్తరణ కూడా ప్రస్తుతపు లైసెన్సింగ్ విధానానికి లోబడి, అందుకు అనుగుణంగా జరగవలసి వస్తుంది అంతేకాదు. రాష్ట్రంలోనే కాక తర ప్రాంతాలలో కూడా ఎక్కువ శాఖలను ప్రారంభించడం అవసరం. రాష్ట్రంలోని అనేక కేంద్రాలలో, మన బ్యాంకు శాఖలు చెప్పుకోదగినంత వ్యాపారాన్ని చేస్తున్నాయి కొన్ని గ్రామాలలోను, చిన్న పట్నాలలోను, ఒక్క మన బ్యాంకు మాత్రమే పనిచేస్తున్నది.

సంవారి బ్యాంకు శాఖలు బాగా ప్రోత్సాహకరంగా పనిచేస్తున్నాయి. రాష్ట్రంలోని ఎక్కువ గ్రామాలకు ఈ విధానం ద్వారా బ్యాంకింగ్ సదుపాయాలను విస్తరించాలి అన్నదే మన ఆశయం. అదే మన ఉద్దేశంకూడా, మీ బ్యాంకు ఈ రంగంలో కృషిచేస్తూనే వున్నదని చెప్పడానికి సంతోషిస్తున్నాను

వ్యవసాయ రంగానికి ఆర్థిక సహాయం

1971 వ సంవత్సరంలో వ్యవసాయరంగంలోని మన బాలా పెట్టుబడి పెరిగాం. ఈ సంవత్సరం, మనం ఇతర బ్యాంకులు మారినిగానే వ్యవసాయ కార్యకలాపాలకు అప్పులివ్వడంలో, కొత్త పద్ధతులను అవలంబించాం ఈ విధానంవల్ల వ్యవసాయ రంగానికి మనం పెట్టిన పెట్టుబడి, బహుముఖంగా తగ్గింది. 1970 వ సంవత్సరంలో 1.81 కోట్ల రూపాయలు అప్పుగా ఇచ్చాం. 1971 వ సంవత్సరంలో 0.68 కోట్ల రూపాయల అప్పులను మంజూరు చేశాం. అయితే అప్పు తీసుకొనేవారి సంఖ్య బాగా పెరిగింది 1970 లో దుర్గాపూర్ జిల్లాలో, 65,000 మంది ఉన్నారు. కాగా 1971 వ సంవత్సరంలో వీరి సంఖ్య, 72,522 దాకా ఉంది. అంటే, ఎక్కువమందికి, బ్యాంకు, తన సహాయాన్ని అందచేసిందన్నమాట చిన్న చిన్న మొత్తాలను అప్పుగా తీసుకునే వారి సంఖ్య పెరిగిందన్న మాట.

చిన్న తరహా పాడుపడిన సమస్యాయాలను కలిగించడం, ట్రాక్టర్లు కొనుగోలువంటి పథకాలను, బ్యాంకు చేపట్టింది. ఈ కార్యక్రమాలలో మీ బ్యాంకు చొరవతో, పాలకొల్లు, తుడుగుగోదావరి, కర్నూలు, నల్గొండ జిల్లాలలో, ఈ పథకాలకు తుది రూపు నివ్వబడుతుంది. అగ్రికల్చరల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో సంప్రదింపులు జరిపి అనుమతిని, ఆమోదింపజేయాలి సన్నకారు రైతులకు, ఒక మాదిరి వ్యవసాయదారులకు. ఆర్థిక సహాయం అందచేయడానికి బ్యాంకు సిద్ధంగా ఉంది. శ్రీకాకుళం జిల్లాలో ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఎజన్సీ పథకం క్రింద, విశాఖపట్నం జిల్లాలో, మారినల్ ఫార్మర్స్ అండ్ అగ్రికల్చరల్ లేబర్స్ పథకం క్రింద, ఋణ సదుపాయాలను బ్యాంకు కలిగిస్తున్నది. కడప, నల్గొండ జిల్లాలలోని సన్నకారు రైతులకు కూడా ఆర్థిక సదుపాయాలను అందచేయాలని ప్రతిపాదించబడింది.

ప్రాథమిక సహకార సంఘాల ద్వారా మీ బ్యాంకు, వ్యవసాయదారులకు ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్నది, సమీక్షించబడుతున్న 1971 వ సంవత్సరంలో ఈ కొనుగోలు చేసిన 31 సంఘాలకు, 15.95 లక్షల రూపాయలను బ్యాంకు మంజూరు చేసింది జాతీయం చేయబడిన బ్యాంకులతోబాటుగా, మీ బ్యాంకు కూడా, అన్ని రకాల వాణిజ్య కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొంటున్నది. మనకున్న పనరులను దృష్టిలో ఉంచుకొని చూస్తే, బ్యాంకు సాధించింది పనిచేయదగినదేనని చెప్పవలసి ఉంటుంది.

రిజర్వు బ్యాంకు వారు తర్వాత్ కమిటీని నియమించారు, ఈ కమిటీలో, మీ బ్యాంకు డైరెక్టర్ కూడా ఒక సభ్యుడు. వాణిజ్య బ్యాంకులు. వ్యవసాయదారులకు దాతారంగా అప్పులివ్వడంలో, ఎదుర్కొన్న న్యాయ సంబంధమైన చిక్కులన్నింటినీ, ఈ సంఘంవారు కూలంకషంగా పరిశీలించారు. ఆ తరువాత, ఒక సమూనా సూత్రావళి తయారు చేశారు. ఆ సూత్రావళి అమలు జరపడంకోసం వివిధ రాష్ట్రాలకు అందచేశారు, అయా రాష్ట్ర ప్రభుత్వాలు, ఆ సూత్రావళి గురించి తగు తర్కలు తీసుకోగలవని మనం ఆశిద్దాం ఈ సమూనా సూత్రావళిని రాష్ట్రాలు ఆమోదించినప్పుడు, వాణిజ్య బ్యాంకులు దాతారంగా, ఋణాలను మంజూరు చేయడానికి వీలవుతుంది కోటాదిగా ఉన్న వ్యవసాయదారులు బాగుపడతారు, వీరికి ఆర్థిక సహాయం అందచేయవలసిన వారిలో, మన వ్యవసాయదారులే ముఖ్యులనడం ఈ సంబంధంలోనే మరొక విషయాన్ని కూడా మీ దృష్టికి తెస్తున్నాను, రాష్ట్ర స్థాయిలో, ఒక ఉద్యోగిని నియమించారు. అతనికి సహాయపడడంకోసం, ప్రతి జిల్లాలోను, ఒక జిల్లా స్థాయి ఉద్యోగిని నియమించారు. పరస్పర సౌకర్యాలను కలిగించే వాణిజ్య బ్యాంకులు, సహకార సంఘాలు, తరతర వ్యవస్థల మధ్య సమన్వయాధికారిగా, ఈ జిల్లా స్థాయి ఉద్యోగి వ్యవహరించాలి, అంతేకాదు, రాష్ట్ర ప్రభుత్వానికీ, వివిధ ఆర్థిక వ్యవస్థలకూ మధ్య, సంధానకర్తగా అతను వ్యవహరించడం వలన, వ్యవసాయదారులు, ఎక్కువ లాభ పడతారు

లఘు పరిశ్రమలకు ఆర్థిక సహాయం

1971 డిశంబరు మాసాంతానికి 9.0 లక్షల చిన్న తరహా పరిశ్రమలకు 14 కోటి రూపాయలను, బ్యాంకు మంజూరు చేసింది. సంవత్సరాంతానికి రావలసిన మొత్తం 5.53 కోటి రూపాయలు. నియ్యం మిల్లులు, నూనె మిల్లులు వంటి పాంప్రదాయికమైన పరిశ్రమలు, బ్యాంకు సహాయాన్ని పరిమితంగా ఉపయోగించుకోవడం వల్ల, బాకీలు తక్కువగా వున్నాయి. ఇక—ఇంజనీరింగ్, రసాయనాలు, పాలిక్కులు, ఎలక్ట్రానిక్ పరిశ్రమలు వంటివి, బ్యాంకు సదుపాయాలను ఎక్కువగా వినియోగించుకొన్నాయి. బ్యాంకు ఈ తరహా పరిశ్రమలకిచ్చిన ఋణాలు అధికంగానే వున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషను, ప్రారంభించిన ప్రథమకాల లఘు పరిశ్రమలకు, బ్యాంకు ఆర్థిక సదుపాయాలను కలిగిస్తున్నది ఎందరో కాంట్రాక్టర్లు, బ్రోకర్లు, బ్యాంకు అందచేసిన ఋణ సదుపాయంతో చిన్న చిన్న పరిశ్రమలను నెలకొల్పుతున్నారు రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషను ప్రారంభించిన క్రాఫ్‌మెన్ గిల్డులకు ఆర్థిక సహాయాలను, బ్యాంకు ఋణ సదుపాయాలను కలిగించింది. రాష్ట్రంలోని మరొక టెక్నోక్రాట్ ఇండస్ట్రియల్ ఎస్టేట్లు, కూడా బ్యాంకు ఆర్థిక వనరులను కలిగించాయి. రాష్ట్రమే, అమ్మకం కమ్మకాలు చేయడం చెల్లాదు వంటి పరిశ్రమలను నెలకొల్పుతున్నారు రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషను ప్రారంభించిన క్రాఫ్‌మెన్ గిల్డులకు ఆర్థిక సహాయాలను, బ్యాంకు ఋణ సదుపాయాలను కలిగించింది. రాష్ట్రంలోని మరొక టెక్నోక్రాట్ ఇండస్ట్రియల్ ఎస్టేట్లు, కూడా బ్యాంకు ఆర్థిక వనరులను కలిగించాయి. రాష్ట్రమే, అమ్మకం కమ్మకాలు చేయడం చెల్లాదు వంటి పరిశ్రమలను నెలకొల్పుతున్నారు. పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలయందు, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పారిశ్రామిక ఉద్యమాలలో, బ్యాంకు పాలొన్నది. చిన్నతరహా పరిశ్రమలతో వ్యవహరించే ఉద్యోగులకు, పునశ్చరణ శిక్షణా తరగతులను, బ్యాంకు నిర్వహించింది,

పరిశ్రమలకు మద్దతు

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కోసం కృషిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ వేళ ఫైనాన్షియల్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి సంస్థలతోకలసి, మన బ్యాంకు కూడా, అవిరామంగా కృషి సల్పుతున్నది. దేశంలో మన బ్యాంకుకున్న పేరును నిలబెట్టడంకోసం, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని, పెద్ద పరిశ్రమలకు, మీ బ్యాంకు ఋణ సదుపాయాలను కలిగించింది ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి సంస్థలతోకలసి, మన బ్యాంకు కూడా, అవిరామంగా కృషి సల్పుతున్నది. దేశంలో మన బ్యాంకుకున్న పేరును నిలబెట్టడంకోసం, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని, పెద్ద పరిశ్రమలకు, మీ బ్యాంకు ఋణ సదుపాయాలను కలిగించింది ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి సంస్థలతోకలసి, మన బ్యాంకు కూడా, అవిరామంగా కృషి సల్పుతున్నది. 1971 సంవత్సరాంతానికి, వివిధ పథకాల క్రింద, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇవ్వదలిచిన మొత్తం 1.59 కోటి రూపాయలు. రాష్ట్రంలో నూ, దేశంలోనూ, నెలకొల్పుతే వీలున్న పరిశ్రమలకు, ఆర్థిక వనరులను కల్పించడం ద్వారా, పారిశ్రామికాభివృద్ధికి తోడుపడవలసిన, బ్యాంకు భావిస్తున్నది.

లీడ్ బ్యాంక్ పథకం

గత సంవత్సరం నా నివేదికలో, పేర్కొన్న విషయాన్ని మరొకసారి మీ దృష్టికి తెస్తున్నాను. లీడ్ బ్యాంకు పథకం క్రింద మీ బ్యాంకుకు అప్పగించబడిన జిల్లాలు కోటాయంతరాయం ఇందులో రెండు జిల్లాలు ఇండియన్ బ్యాంకుతో కలిసి. మనకు కేటాయించబడ్డాయి, ఈ ఆరు జిల్లాలలో ని సర్వే కార్యక్రమాలు ముగిశాయి ఎన్నిక గోదావరి, శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణాజిల్లాల సర్వే నివేదికలు విడుదల చేయబడ్డాయి. మిగిలిన రెండు జిల్లాల నివేదికలూ, త్వరలోనే విడుదల చేయబడతాయి. ఈ నివేదికల ఆధారంగానే, ఆయా జిల్లాలలో అభివృద్ధి పథకాలు చేపట్టడం జరుగుతుంది, అభివృద్ధిపథకాలు, అందే సహాయాలద్వారా, అవసరాన్నబట్టి, ఈ పథకాలలో తగు మార్పులు చేసుకోవచ్చును, ఎన్నిక చేయబడిన ఈ ఆరు జిల్లాలలోనూ, ఆయా జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలన్నిటి లోనూ, వాణిజ్య బ్యాంకులు చురుకుగా పాల్గొనడానికి వీలుగా, జిల్లా సమన్వయ సంఘాలు ఎన్నాళ్లు చెయాలన్న ప్రతిపాదన ఉన్నది.

ఉద్యోగులు — సంబంధాలు

బ్యాంకింగ్ పరిశ్రమ మన దేశంలో, అభివృద్ధి కాకపోవడానికి కొన్ని అడ్డంకులున్నాయి. ముఖ్యంగా, లూనియర్, మధ్య తరగతికి చెందిన శిక్షితులైన ఉద్యోగుల కొరత చాలా ఉన్నది. ఇతర బ్యాంకులతో బాటుగా, మీ బ్యాంకు కూడా, ఈ కొరతను ఎదుర్కొంటున్నది, ఒక రకంగా, ఇతర బ్యాంకులకన్నా, కొంచెం ఎక్కువగానే. మనకి కొరత ఉన్నదనిపిస్తుంది ఈ ఇబ్బందిని తప్పుకోవడంకు, ఉన్నంతలో, వీలైనంత ఎక్కువ మందికి, శిక్షణను మనం ఇస్తున్నాం. నిజానికి కావలసిన శిక్షణనిచ్చే, అన్ని హంగులతో కూడిన ఒక కళాశాల అవసరం ఎన్నడూ ఉంది. మనకొచ్చవలసిన ప్రత్యేక శిక్షణ నిచ్చే కళాశాలను ఏర్పాటు చేసుకోవడాన్ని గురించి, డైరెక్టర్ల బోర్డువారు తగిన తర్కలు తీసుకొంటున్నారు.

ఉద్యోగులతోటి సంబంధాలు పాధారణంగా, సౌహార్దపూర్వకంగానే వున్నాయి.

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన ఉద్యోగులందరూ, తమ సహకారాన్ని సలహాలను, సూచనలను అవసరమైనప్పుడలా నాకు అందజేస్తున్నారు. అంతేకాదు, రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రిమండలి సభ్యులు, ఇతర ఉద్యోగుల సహాయ సహకారాలు మన బ్యాంకుకు అవసరం లభిస్తూనే వున్నాయి. అందుకు, వారికి నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాను.

ఈ నా ప్రసంగాన్ని ముగించే ముందు, బ్యాంకు అభివృద్ధికోసం అమూల్యమైన సలహాలను, సూచనలను అందజేస్తున్న డైరెక్టర్ల బోర్డుకు నా మనఃపూర్వకమైన వందనాలు అర్పిస్తున్నాను. జనరల్ మేనేజరు శ్రీ ఎం. వి. సుబ్బారావుగారికి, హెడ్ ఆఫీసులోను బ్రాంచీలలోను పనిచేస్తున్న ఆఫీసర్లకు, తదితర ఉద్యోగులకు నా కృతజ్ఞతాభివందనాలు సెలవు!

(ఇది వార్షిక సర్వసభ్య సమావేశ కార్యకలాపాల నివేదిక కాదు)

వియత్నాం శాంతి చర్చలు

ఉభయపక్షాల వైఖరులలో ఎట్టి మార్పు లేదట

వాషింగ్టన్, జులై 13— రెండు నెలల తరువాత వియత్నాం శాంతి చర్చలు తిరిగి మొదలు ప్రారంభమైనవి. అయితే రెండు పక్షాల వైఖరులలోను ఎటి మార్పులూ కనబడలేదు

పారిస్‌లో ప్రతినిధి క్యాథీ నే డిక్కడకు వచ్చినవెంటనే పత్రికలవారితో మాటాడుతూ తన్నులను విత్తుతోటే జరపాలని అమెరికా భావించిన పక్షంలో ఉత్తర వియత్నాంపై దాడులకు వెంటనే వ్యక్తిచేస్తాయని అన్నారు.

మెక్సిన్ శేసిన ప్రెసిడెంట్ నిక్సన్ మాటిమాటికి నాలు సూత్రాల పథకాన్ని అమెరికా ప్రతినిధి పారిస్‌లో పోర్టర్ ఈ సమావేశానికి అందజేశారు.

దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వ ప్రతినిధివర్గం నాయకులైన గుయెన్ థి బిన్ ఎత్తి కలవారితో మాటాడుతూ తమ ఏడు అంశాల కార్యక్రమం ప్రాతిపదికగా చర్చలను తాను సిద్ధంగా వున్నానని చెప్పారు.

ప్రెసిడెంట్ నిక్సన్ పథకాన్ని పరిశీలించినవారిందిగా పోర్టర్ చేసిన అభ్యర్థనను క్వానీద్వ్ శ్రీమతి బిన్ ఖాండుచేయలేదని తెలుస్తున్నది.

ఉత్తర వియత్నాంలో జనావాస ప్రాంతాలపై అమెరికా విమానాలు దాడులు జరుపుతున్నవని, ఈ దాడులవల్ల కొన్ని వేల మంది మరణించడమో, గాయపడడమో జరిగిందని హనోయి ప్రతినిధి విమర్శించారు.

యుద్ధాన్ని కొనసాగించడంవల్ల అమెరికా కు మరింత నష్టం వాటిల్లుతుందని, వియత్నాం సమస్య శాంతియుత పరిష్కారానికి అవరోధం కాగలదని క్వానీద్వ్ హెచ్చరించారు.

1968 అక్టోబర్‌లో కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించి ప్రెసిడెంట్ నిక్సన్ ఉత్తర వియత్నాంపై విమానాల దాడులు జరుపుతున్నారని ఆయన అన్నారు.

ఇవాళ సమావేశం మూడు గంటల 45 నిమిషాలపాటు జరిగింది.

తరిగి వచ్చేవారంలో సమావేశం కావడానికి అన్ని పక్షాలవారు అంగీకరించారు.

"సిమ్లా ఒప్పందానికి విదేశాల వత్తిడే కారణం"

తన ఆరోపణకు ఆధారాలు కలవని జనసంఘం నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ వివరణ

న్యూఢిల్లీ, జులై 13— విదేశాల వత్తిడివల్లనే—ప్రత్యక్షంగా రష్యా, పరోక్షంగా అమెరికా వత్తిడివల్లనే సిమ్లా ఒప్పందంపై ప్రధాని ఇందిర సంతకం చేశారని జనసంఘం నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ నే దిక్కడ విలేకరుల సమావేశంలో ఆరోపించారు

దేనిని ఆధారం చేసుకొని ఇలా ఆరోపించారని అడుగగా ప్రధానికి తన వద్ద సాక్ష్యం కలదని అన్నారు.

న్యూఢిల్లీలో పత్రికా సమావేశంలో చూపాలనని శ్రీ బాజ్‌పాయ్ స్పష్టంచేశారు.

అమెరికా ఆర్థిక సహాయాన్ని ఇండియా అభిలషిస్తున్నది కనుక పరోక్షంగా వత్తిడి తీసుకొని రావడంలో అమెరికా విజయం సాధించిందని జనసంఘం నాయకుడు పేర్కొన్నారు.

కశ్మీర్ సమస్యలో ప్రతిపక్షం వహించిన వైఖరిని ఆయన సమర్థించారు.

కశ్మీర్ సమస్యలో ప్రతిపక్షం వహించిన వైఖరిని ఆయన సమర్థించారు.

1968 అక్టోబర్‌లో కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించి ప్రెసిడెంట్ నిక్సన్ ఉత్తర వియత్నాంపై విమానాల దాడులు జరుపుతున్నారని ఆయన అన్నారు.

ఇవాళ సమావేశం మూడు గంటల 45 నిమిషాలపాటు జరిగింది.

తరిగి వచ్చేవారంలో సమావేశం కావడానికి అన్ని పక్షాలవారు అంగీకరించారు.

రాష్ట్రంలో మరికొన్ని జూనియర్ కళాశాలలు

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తాడికొండలో ఉన్నతవిద్యాశాఖ డైరెక్టరు రాజగోపాల్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గుంటూరు, జులై 13—

రాష్ట్రంలో కొత్తగా మరి అయిదు జూనియర్ కళాశాలను ఏర్పాటుచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ విద్యావిషయిక సలహాదారు, ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ వెల్లడించారు.

విజయవాడ వద్ద, నెల్లూరు జిల్లాలో ని కొవ్వూరు, ఇదయగిరివద్ద, విశాఖపట్నం జిల్లాలోని గజపతినగరం, పెదపుర్లివద్ద ఈ సంవత్సరం అయిదు జూనియర్ కళాశాలను ప్రారంభించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ కుదరవల్లి రెడ్డితో కలసి శ్రీ ఎం. వి. రాజగోపాల్ నేటి వాయుమార్గం తాడికొండలో రెసిడెన్షియల్ హైస్కూలు భవనాలను పరిశీలించారు.

శ్రీయుతులు పొట్టి అప్పారావు, సుబ్బయ్యచౌదరిగార్లతో శ్రీ రాజగోపాల్ పర్యటన జరిపారు

తాడికొండలో జూనియర్ కళాశాలను ప్రారంభించాలని వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి ఎక్కువ మంది ప్ర

సిథియస్ ★

పంటలనుపాడుచేసే పేక్రిమికీటకాదుల బారినుండి శక్తివంతమైన రక్షణ

ఎందుచేతనంటే – సిథియస్ క్రిమికీటకాదులను తంపే సాధారణ మందు కాదు కనుక తిరిగి చీడ, తెగుళ్ళు కలిగించే నష్టమనుండి మీ పంటలకు మీ లాభాలకు రక్షణ కల్పిస్తుంది.

సిథియస్– మాటికి పైగావున్న వివిధ క్రిమికీటకాదులు– తత్సంబంధమైన చీడ, తెగుళ్ళు అరికట్టే దాడులనుండి తొంబై వేర్వేరు రకాలకు మించిన ఎంతలను కాపాడే బహుళార్థ సాధకమైన దీని తెలుళ్ళ వివరిచి

పయానమిడ్ ప్రసంబంధమంతటా వ్యవసాయ రంగానికి సేవచేస్తున్నది.

వ్యవసాయ విభాగం

సయానమిడ్ ఇండియా లిమిటెడ్

పోస్టు బాక్స్ నెం 9109, బొంబాయి–25.

★ అమెరికన్ సయానమిడ్ కంపెనివారి రిజిష్టర్డు ట్రేడ్ మార్కు.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక

చదవండి.

విచిత్ర బోస్ నాగలి

బోస్ రాకెట్ జంట నాగళ్లు: వీటితో రోజుకు 2 యె. మెట్ట, మాగాణిలందు గడ్డ మరియు సంచులేకుండా దుక్కి దున్నవచ్చును.

Patent No 124143

నెం. 3 నాగలి:– మాగాణియందు దమ్ము చేయుటకు సరళముగా నుండును. దీనితో రోజుకు 1½ ఎకరములవరకు గడ్డ లేకుండా దున్నవచ్చును. నెం. 33 నాగలి: అన్ని రకముల మాగాణి, మెట్ట భూములలో దిన్ని ఎన్నికతో రోజుకు 1½ ఎ. నుండి 2 ఎకరములవరకు గడ్డ లేకుండా దున్నవచ్చును. నెం. 303 నాగలి: మెత్త భూములకు, ఎర్ర భూములకు నల్ల భూములకు, ఇసుక భూములకు మధ్యరకపు ఎద్దుల బలతో రోజుకు 2 ఎకరములు దున్నవచ్చును. దీనికి వ్రత్తి మరియు అముదము మొక్కల ప్రేళ్ళను పెళ్ళగించివేయు శక్తి కలదు. ఈ నాగళ్ళు 4 అం. నుండి 6 అంగుళముల లోతువరకు దున్నగలవు.

భారత దేశమున మా బోస్ నాగళ్ళు 24 సం, నుండి వి. ఎం. తేవర్ అండ్ సన్స్, సేలాలు, మధురై జిల్లా తమిళనాడు వారిచే తయారుచేయబడి వాడుకలో నున్నవి. అధికముగా తమిళనాడు, కేరళ, మైసూరు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రలో ప్రసిద్ధి చెందినవి. ఈ నాగళ్ళు ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారిచే మన్ననలు పొందియున్నవి.

ఇతర వివరములకు : వి. ఎమ్. తేవర్ & సన్సు

రింగురోడ్డు, పట్టాభిపురం, గుంటూరు–4.

ఆంధ్రా డీలర్సు:– ★ శ్రీకాకుళం మాగాటిపల్లి కామేశ్వరరావు అండ్ హరిదాసు, బరంపురం, హోడుపేట్ ★ విజయనగరం అప్పనశేషయ్య బ్రోకర్సు, పోస్టు బాక్సు నెం. 9 ★ తిరిపట్టణం (తూర్పు) జె. వి. నరసింగరావు 8/o జె. వి. హెచ్. పట్నాయక్, ఎక్సైజు వి. ఇ. ప్రెస్కర్ వాడ్డు నెం. 8 ★ పాలకొల్లు: లక్ష్మీనరసింహం అండ్ కో 5-5-14 పిన్నశెట్టి వారివీధి ★ ఎలూరు శ్రీ లక్ష్మీనారాయణ మ్యాచ్యార్ కోపో, కెనాల్ రోడ్డు ★ భీమవరం, ఎంకయ్యల కొమ్మేశ్వరావు, ధాన్యం, బియ్యం, వ్యాపారము ★ గుడివాడ ఎమ్. ఎమ్. ఎంటర్ ప్రైజెస్, 9/146 మెయిన్ రోడు ★ రేపల్లె ఎం మెటర్ స్టోర్సు మెయిన్ రోడ్డు. ★ ఒంగోలు టి. సుబ్బారెడ్డి సంతపేట ★ కడప, వెంకటేశ్వర ఎజెన్సీస్ ఆయిల్ ఇంజిన్, ఎలక్ట్రిక్ డీలర్సు, సెవెన్ రోడ్సు. ★ నెల్లూరు: ఫైరు డిపో, బారక్సు రోడు. ★ విజయవాడ: జి నరేంద్రరెడ్డి అండ్ కం; కెమికల్ వర్కైజర్సు అండ్ ఆయిల్ కేక్ డీలర్సు ★ కాకినాడ: వి. పి. C/O బొజ్జా ధర్మరాజు అండ్ కం; వార్వర్డింగ్ కమీషన్ ఎజెన్సీస్ ★ అమలాపురం ది ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ ఎలక్ట్రికల్ ఇంజనీర్సు అండ్ కంట్రాక్టర్సు. హనుమాన్ జంక్షన్: రాధాకృష్ణ బ్రదర్సు అండ్ ఎలక్ట్రికల్స్.

ఆంధ్ర యూనివర్శిటీ

నోటిఫికేషన్

పెప్టెంబర్ / అక్టోబరు 1972 లో నిర్వహించబడు దిగువ తెలియజేయబడిన పరీక్షలు వాటికెదురుగా పేర్కొన్న తేదీలలో ప్రారంభింపబడును. ఆ పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు వారిచే ఎన్నుకొనబడిన ఆయా కేంద్రములకు ఆయా పరీక్షలు ప్రారంభమై కావలసిన, మూడు రోజులు ముందుగా హాజరై పరీక్షల అయిదెంటిఫికేషన్ సర్టిఫికేటు దాఖలుచేసి ఆయా కేంద్రముల చీఫ్ సూపరింటెండెంటు లనుండి స్వయంగా హాలు టిక్కెట్లు మరియు లైసెన్సు కాపీలు పొందకలరు. లైసెన్సు కాపీలు నష్టపోకుండ పెట్టుకొనే అభ్యర్థిన సత్రములు రిజిస్ట్రార్ ఆఫీసునందు పరిశీలింపబడును.

మెట్రిక్యులేషన్: (ఓల్డు మరియు న్యూ రెగ్యులేషన్సు) 18.9.1972 మధ్యాహ్నం గం 2.00 నుండి

ప్రీయూనివర్సిటీ:	పార్టు I	18.9.1972	ఉ.
	పార్టు II	20.9.1972	గం. 8.00
	పార్టు III	22.9.1972	నుండి

బి.ఎ. బి ఎస్‌సి. (హోంసైన్స్) అండ్ బి. కామ్

(రిపైజ్డు రెగ్యులేషన్స్)

మొదటి సంవత్సరము —	పార్టు–I	29.9.1972	ఉదయం గం.
	పార్టు–II	4.10.1972	8.00 నుండి
రెండవ సంవత్సరమున —	పార్టు–I	27.9.72	మధ్యాహ్నం
	పార్టు–II	30.9.72	గం. 2.00 నుండి
మూడవ సంవత్సరమున —	పార్టు–II	18.9.1972	ఉదయం 8 గంటలనుండి

బి. ఎ; బి ఎస్‌సి; బి ఎస్‌సి. హోంసైన్స్) అండ్ బి కామ్

(మాడిఫైడ్ రెగ్యులేషన్స్)

రెండవ సంవత్సరాంతమున	పార్టు I	27.9.1972	మధ్యాహ్నం
	పార్టు II	4.10.1972	గం. 2.00 నుండి
మూడవ సంవత్సరాంతమున	పార్టు II	18.9.1972	ఉదయం గం. 8.00 లు

బి. ఎ; బి. ఎస్‌సి; బి. ఎస్‌సి. (హోంసైన్స్) అండ్ బి కామ్

(న్యూ స్కీము క్రింద)

మొదటి సంవత్సరాంతమున	25.9.1972 మధ్యాహ్నం గం. 2.00 లు
ఓరియంటల్ టైటిల్ పరీక్షలు	18.9.1972 మధ్యాహ్నం గం 2.00 లు

యూనివర్సిటీ ఆఫీసు
వాల్తేరు
తేది 14.8.1972

సి హెచ్. శ్రీరామమూర్తి,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

పోలవరం బరాజ్ నిర్మాణానికి పబ్లిక్ లిమిటెడ్ కార్పొరేషన్

ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 14— పోలవరం బరాజ్‌ను సత్వరం నిర్మించడానికి వనరులు సమీకరణకోసం కాలయాపన చేయకుండా వెంటనే ఒక పబ్లిక్ లిమిటెడ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని పోలవరం ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడు, మాజీ మంత్రి శ్రీ ఎన్. ఆర్. అప్పారావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. వి. జి. రాజు ఇంకా పలువురు శాసన సభ్యులు, ఇతర ప్రముఖులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలు, ముఖ్యంగా పశ్చిమపు ఆంధ్రలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పుతున్న దృష్ట్యా విశాఖపట్నం జిల్లా సమగ్ర అభివృద్ధికి గోదావరి జిల్లాల మళ్ళింపు ఒక్కటే తరుణోపాయమని వీరు ముఖ్యమంత్రికి సమర్పించిన జ్ఞాపకపత్రంలో పేర్కొన్నారు.

